# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం






సంపుటి: 01 | సంచిక: 304 | హైదరాబాద్ | ఆదివారం | 20-04-2025 | పేజీలు: 08 | వెల 4/-


### బీజేపీకి కట్టు బానిసలా
## కేటీఆర్ పని చేస్తున్నారు

బీజేపీపై బీఆర్ఎస్ ప్రేమతోనే
HCU పై రెండు పార్టీ నేతల దుష్ప్రచారం
సంఖ్యా బలం లేని బీజేపీ మీ పార్టీ అండ
చూసుకొని పోటీ చేస్తోంది : మహేష్ గౌడ్ 2



### కుప్పకూలిన బతుకులు

దేశ రాజధానిలో
ఘోర విషాదం
భవనం కూలి
11 మంది మృతి
14 మందిని
కాపాడిన
రెస్క్యూ సిబ్బంది
కొనసాగుతున్న
సహాయక చర్యలు
ప్రధాని మోదీ సహా
ప్రముఖుల విచారం





2

# ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ పై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు..
బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎవరికీ ఓటు వేయొద్దని ఆదేశాలు..
ఎవరైనా విప్ ధిక్కరించి ఓటింగ్ కు వెళ్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తాం: కేటీఆర్



**హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్‌లోని కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండా ఎగురవేసి, 27న జరిగే ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంగాణ ప్రజల

..మిగతా 2లో

### మూసి పునరుజ్జీవం చేస్తామంటే..
## బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకుంటోంది

బీజేపీ వాళ్లు ఢిల్లీలో యమున నది శుద్ధి చేస్తామంటారు
కానీ తెలంగాణలో మూసి పునరుజ్జీవం చేస్తామంటే..
బీజేపీ, బీఆర్ఎస్ వాళ్ళు అడ్డుకుంటున్నారు



2

## నోటీసులు కొందరికేనా?

రీపోస్ట్ చేసిన
అందరినీ విచారిస్తారా..
సమ న్యాయానికి
అర్థం ఏంటి..
పోలీసుల నోటీస్‌పై
స్మితా సబర్వాల్ స్పందన
ఎంపిక చేసిన
వాళ్లకేనా అని ప్రశ్న



2

### ఆ చిన్నారి మాటలకి కంటతడి పెట్టుకున్న
## హరీష్ రావు

విద్యార్థులు భద్రంగా ఉండాలి..
భవిష్యత్ లో ఎదగాలనే కార్యక్రమంలో హరీష్ రావు..
తన తండ్రి చనిపోయినా..
తల్లి కష్టపడి చదివిస్తోందని చెప్పి ఏడ్చిన చిన్నారి..
కంటతడి పెట్టుకున్న చిన్నారిని
ఓదార్చిన మాజీ మంత్రి హరీష్ రావు..



2

### మోదీ వల్లే
## పెట్టుబడులు

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ఆపే శక్తి ఎవరికీ లేదు
బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్




2

## రజాకార్ల వారసులెవరో జనాలకు తెలుసు

రాముడి వారసులెవరో
కూడా తెలుసు
ప్రజాస్వామ్యంలో
ఎన్నికలకు
దూరంగా ఉంటారా?
బీఆర్ఎస్‌పై
బండి సంజయ్ ఆగ్రహం



2

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా మళ్ళీ యాక్షన్

ప్రభుత్వ భూముల్లో ఆక్రమణల తొలగింపు
రూ.2వేల కోట్ల విలువైన భూమికి విముక్తి
విచారించిన తర్వాతే కూల్చివేసిన హైడ్రా
తప్పడు సమాచారంతో
కూల్చారన్న ఎమ్మెల్యే వసంత



2

# బీజేపీకి కట్టు బానిసలా కేటీఆర్ పని చేస్తున్నారు

- బీజేపీపై బీఆర్ఎస్ ప్రేమతోనే HCU పై రెండు పార్టీ నేతల దుష్ప్రచారం
- సంఖ్యా బలం లేని బీజేపీ మీ పార్టీ అండ చూసుకొని పోటీ చేస్తోంది : మహేష్ గౌడ్

హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):

కేటీఆర్‌కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. దొంగల ముఠాలా రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్న మీరు అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నారని, పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పనిచేసిన మీరు, మీ అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోకుండా నరేంద్ర మోడీకి దాసోహమయ్యారని ఆయన మండిపడ్డారు. మీ బలహీనతలను ఆసరాగా తీసుకున్న బీజేపీ రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలను, నిధులను ఇవ్వకుండా అన్యాయం చేసిందని మహేష్‌గౌడ్ ఆరోపించారు. సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేసిన మీరు బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని, పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రవేశపెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా కేటీఆర్ అని ఆయన ఆయన ధ్వజమెత్తారు. పదేళ్లలో మోడీ తీసుకున్న అనాలోచన నిర్ణయాలన్నింటికీ మద్దతిచ్చిన మీరు ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదమని, కవితని లిక్కర్ స్కాం నుంచి కాపాడడానికి బీజేపీ కి ఊడిగం చేసిది నిజం కాదా? అని మహేష్‌గౌడ్ ప్రశ్నించారు.

బీజేపీ కి కట్టు బానిసలా కేటీఆర్ పని చేస్తున్నారని, బీజేపీపై బీఆర్ఎస్ ప్రేమతోనే HCu పై రెండు పార్టీ నేతల దుష్ప్రచారమన్నారు. సంఖ్యా బలం లేని బీజేపీ మీ పార్టీ అండ చూసుకొని పోటీ చేస్తోందని, లోకల్ బాడీ ఎన్నికలో బీజేపీని గెలిపించేందుకే కేటీఆర్ తాపత్రయమన్నారు. పదిహేను నెలల స్వల్ప కాలంలో రికార్డు స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యోగాలివ్వడం, రైతు, మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం, బీసీలకు 42 రిజర్వేషన్లు ఇవ్వడం, ఎస్సీ వర్గీకరణ చేయడం, పేదలకు సన్న బియ్యం అందించడం వంటి గొప్ప పనులను రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం మీ అజ్ఞానానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

మొదటిపేజి తరువాయి

ఇంటి పండుగ అని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అసహ్యం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సాధించిన విజయాలు అసమాన్యమైనవని, అనితర సాధ్యమైనవని కొనియాడారు. 2017 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150కి 99 కార్పొరేట్ స్థానాలు గెలిచి బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని చెప్పారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేశామన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓఆర్ఆర్ లోపల గులాబీ జెండానే ఎగిరిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల ముందు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు, దొంగనాటకాలు పనిచేయవని అన్నారు.

హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచకం సృష్టించారని కేటీఆర్ అన్నారు. తన అన్న ఇంటిని కూల్చలేదు, ధనవంతుల ఇళ్లను ముట్టుకోలేదని తెలిపారు. గరీబోళ్ల ఇండ్లను కోర్టు సెలవులు చూసుకుని హైడ్రా ప్రతాపం చూపించిందని విమర్శించారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా హైడ్రా తన పనితీరు మార్చుకోలేదని అన్నారు. హైడ్రా దెబ్బ, రేవంత్ చేతగానితనానికి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పతనమైందని తెలిపారు. లక్ష మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల కడుపు కాంగ్రెస్ కొట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని అంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారని మండిపడ్డారు. మూసీతో మురిసే రైతులు ఎందరు? వచ్చే ఉద్యోగాలు ఎన్ని? అని అంటే రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్టీపీలను కట్టి మూసీలోకి వ్యర్థాలు పోకుండా చేశామని గుర్తుచేశారు. మూసీ కోసం ఇండ్లను కోల్పోయినవారు బూతులు తిడితే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాగా, ఈ సన్నాహక సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మూసి పునరుజ్జీవం చేస్తామంటే.. బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకుంటోంది

- బీజేపీ వాళ్లు డిల్లీలో యమున నది శుద్ధి చేస్తామంటారు
- కానీ తెలంగాణలో మూసి పునరుజ్జీవం చేస్తామంటే.. బీజేపీ, బీఆర్ఎస్ వాళ్ళు అడ్డుకుంటున్నారు

హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులను తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్ కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో జపాన్ లో ఉన్న తెలంగాణ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "తెలంగాణలో పరిశ్రమలు రావాల్సి ఉంది.. మన దగ్గర భూమి సరిపడా ఉంది.. పరిశ్రమల్ని ఆహ్వానిస్తున్నాం.. గుజరాత్ లో సబర్మతి కట్టుకున్నారు.. బీజేపీ వాళ్లు డిల్లీలో యమున నది శుద్ధి చేస్తామంటారు.. కానీ తెలంగాణలో మూసి పునరుజ్జీవం చేస్తామంటే.. బీజేపీ, బీఆర్ఎస్ వాళ్ళు అడ్డుకుంటున్నారు..

మూసి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది.. చెరువుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనది.. నది చెరువులో ఇండ్లు కడితే కూడా కూల్చొద్దు అంటున్నారు.. జపాన్ లో ఉండి మీరు కూడా చూస్తున్నారు.. సాగు నీరు.. పరిశ్రమల ఏర్పాటు..ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నాం.. తెలంగాణ అభివృద్ధికి అందరూ సహకరించాలి.. మీ ఊరు బాగుపడింది అంటే మీకు సంతోషం కాదా.. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలి.. జపాన్ లో ఉన్న మీరు కూడా మాతృ భూమికి అంతో ఇంతో అండగా ఉండండి" అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# తెలంగాణ యువతకు జపాన్‌లో జాబ్స్

- ఆ దేశ కంపెనీలతో టామ్‌కామ్ ఒప్పందాలు
- సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ ప్రతినిధులు భేటీ

హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):

తెలంగాణ యువతకు అంతర్జాతీయస్థాయి ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణశాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నది. టెర్న్ (టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), రాజ్‌గ్రూప్‌తో రాష్ట్రప్రభుత్వం ఎంవోయూలు చేసుకున్నది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులను జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాల్లో అంతర్జాతీయ నియామకాలు చేపడుతున్నది. రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో గతంలో టామ్‌కామ్‌తో కలిసి పని చేసింది. కొత్త ఒప్పందంతో హెల్త్ కేర్ రంగంలో పాటు ఇతర రంగాల్లోనే సహకారం విస్తరించనుంది. ఈ రెండు సంస్థలు సుమారు 500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. హెల్త్ కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగంలో (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) 100 ఉద్యోగాలు, హాస్పిటాలిటీ రంగంలో 100 ఉద్యోగాలు, నిర్మాణ రంగంలో (సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ మరియు నిర్వహణ) 100 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. యువతకు నైపుణ్యాల శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు ఈ ఒప్పందం నిదర్శనం.

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా మళ్ళీ యాక్షన్

- ప్రభుత్వ భూముల్లో ఆక్రమణల తొలగింపు
- రూ.2వేల కోట్ల విలువైన భూమికి విముక్తి
- విచారించిన తర్వాతే కూల్చివేసిన హైడ్రా
- తప్పుడు సమాచారంతో కూల్చారన్న ఎమ్మెల్యే వసంత

హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):

ప్రభుత్వ భూముల్లో వెలసిన ఆక్రమణలను హైడ్రా శనివారం తొలగించింది. హాఫీజ్ పేట, రాయదుర్గం ప్రాంతాల్లో సుమారు రూ.2 వేల కోట్ల విలువ చేసే సర్కారు భూమికి కబ్జా నుంచి విముక్తి కలిగించింది. అన్ని కోణాల్లో విచారించి, అది సర్కారు భూమిగా నిర్థారించుకున్న తర్వాతే శనివారం ఉదయం ఆరు గంటల నుంచి భారీ పోలీస్ బందోబస్తుతో హైడ్రా కూల్చివేతలను చేపట్టింది. హైడ్రా ఏర్పడిన తొమ్మిది నెలల్లో ఇప్పటి వరకు సుమారు 250 ఎకరాల చెరువులు, కుంటల భూములను రక్షించింది. అయితే, ఇదే అతి పెద్ద ఆపరేషన్. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించి వివిధ కోర్టులలో కేసులున్నప్పటికీ చుట్టూ ప్రహరీ నిర్మించి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఓ బడా నిర్మాణ సంస్థ ఆక్రమణలకు పాల్పడిందంటూ హైడ్రా అంటున్నది. శేరిలింగంపల్లి సమీపంలోని హాఫీజ్ పేట సర్వే నంబర్ 79లో మొత్తం 39.2 ఎకరాలు ఉండగా, ఇప్పటికే సగానికి పైగా నిర్మాణాలు జరిగినట్లు గుర్తించింది. శనివారం 17 ఎకరాల్లో ఏర్పాటు చేసిన భారీ షెడ్లను నేలమట్టం చేసింది. సర్వే నెంబరు 79 ప్రభుత్వ భూమి, నిషేధిత సర్వే జాబితాగా రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉంది. ఆ సర్వే నెంబర్‌ను కాస్త 79/1గా మార్చి వివిధ ప్రభుత్వ విభాగాలను తప్పుదోవపట్టించి, వసంత హోమ్స్ అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు హైడ్రా గుర్తించింది. నిషేధిత సర్వేలో ఉన్న ఈ భూమిలో ఇప్పటికే 19 ఎకరాలను కాజేసి ఇళ్లు నిర్మించి అమ్మేసినట్లు గుర్తించామని చెబుతున్నది. ఇంకా ఖాళీగా ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎమ్మెల్యే ఆఫీసుతో పాటు పలు షెడ్డులు ఏర్పాటు చేసి వివిధ సంస్థలకు అద్దెకు ఇచ్చినట్లు తెలుసుకున్న హైడ్రా, షెడ్లను నేలమట్టం చేసింది. అయితే, వాటిలోని విలువైన సామగ్రిని కూడా ధ్వంసం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ భూములపై సుప్రీం కోర్టులో చాలా కాలంగా సీఎస్ 14/58 అనే వాజ్యం పెండింగ్‌లో ఉన్నది.




**కీలకంగా మారిన యువత ఫిర్యాదు**

సుమారు రూ.2వేల కోట్ల విలువైన సర్కారు భూమికి కబ్జాల నుంచి విముక్తి కలిగించడంలో స్థానిక యువత ఇచ్చిన ఫిర్యాదే కీలకంగా మారిందని హైడ్రా పేర్కొంది. స్థానికంగా నివసించే ఇక్కడ యువత ఖాళీ స్థలాల్లో క్రికెట్ ఆడుకునే వారని, కొంతకాలంగా తమను ఆడనివ్వటం లేదని, పైగా తాము ఏళ్ల నుంచి చూస్తున్న చెరువును మూసివేసి, రహదారులను నిర్మిస్తున్నారంటూ యువత ఇచ్చిన ఫిర్యాదును హైడ్రా సీరియస్‌గా విచారించింది. అర్బన్ ల్యాండ్ సీలింగ్, రెవెన్యూ విభాగాలకు చెందిన అధికారులతో సంప్రదింపులు జరిపిన తర్వాతే, కూల్చివేతలు చేపట్టాలని నిర్ణయించింది. షేక్ పేట మండలం రాయదుర్గం సర్వే నెంబర్ 5/2లో హైడ్రా ఫీల్డ్ విజిట్ నిర్వహించింది. అక్కడున్న 39 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు జరుగుతున్నట్లు గుర్తించింది. భూ ఆక్రమణకు పాల్పడిన వారిపై పోలీసులతో కేసులు నమోదు చేయించింది.

**న్యాయ పోరాటం చేస్తా: టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**

హైడ్రా కూల్చివేతలు చేపట్టిన తర్వాత సమాచారాన్ని తెలుసుకుని హాఫీజ్ పేటకు చేరుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ భావోద్వేగానికి గురయ్యారు. హైడ్రాకు ఎవరో తప్పుడు సమాచారమిచ్చారని, దీనిపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. హైడ్రా శనివారం కూల్చివేత చేపట్టిన హాఫీజ్ పేట సర్వే నెంబర్ 79లోని యూఎల్‌సీ భూమిని తాను 2003లో కొనుగోలు చేసి, 2005లో ఇందుకు సంబంధించిన వ్యయం మొత్తాన్ని సర్కారుకు చెల్లించిన తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకున్నానని వివరించారు ఈ విషయం అప్పటి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ శేషాద్రికి కూడా తెలుసునని గుర్తు చేశారు. ఇపుడు హైడ్రా కూల్చివేతలు చేపట్టడం ముమ్మాటికీ తొందరపాటు చర్యేనని వ్యాఖ్యానించారు. తాను సీఎంతో మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నానని, విదేశాల్లో ఉన్న ఆయన తనకు అందుబాటులోకి రావడం లేదని వివరించారు.

# మోదీ వల్లే పెట్టుబడులు

- వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ఆపే శక్తి ఎవరికీ లేదు
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగితే పెట్టుబడులు రావని, ప్రధాని మోదీ అందిస్తున్న సురక్షిత పాలన వల్ల వస్తున్నాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రగతినగర్ లో శనివారం వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈటల హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ పేరిట రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొట్టడానికి రాజ్యాంగ సవరణలు చేస్తే, బీజేపీ 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్మూ కాశ్మీర్‌ను దేశంలో అంతర్భాగం చేసిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ఖూనీ చేసిందని ఆరోపించారు. భవిష్యత్‌లో జరగబోయే ఎన్నికల్లో కనుచూపు మేరల్లో కూడా కాంగ్రెస్ గెలవబోదన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్‌కు రాజ్యాంగాన్ని పట్టుకునే నైతిక హక్కు లేదని విమర్శలు చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమలును ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. మంచి కోసం చేసే పనికి సపోర్ట్ చేయకపోతే ఎలిమినేట్ అవుతారని ఈటల హెచ్చరించారు. దేశ విచ్ఛిన్నానికి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. వ

# రజాకార్ల వారసులెవరో జనాలకు తెలుసు

- రాముడి వారసులెవరో కూడా తెలుసు
- ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు దూరంగా ఉంటారా?
- బీఆర్ఎస్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం


హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):

రాముడి వారసులెవరో, రజకార్ల వారసులెవరో ప్రజలకు తెలుసునంటూ బీఆర్ఎస్ పార్టీపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నక్సలైట్ల వారసులని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఉంటూ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండడం ఏమిటని బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డారు. 15 నిమిషాలు సమయం ఇస్తే హిందువులను చంపేస్తామన్న మజ్లిస్‌ను గెలిపించేందుకు కుట్ర చేస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై హిందూ సమాజమంతా రగలిపోతోందని అన్నారు. కార్పొరేటర్లు, విప్‌కు భయపడి ఓటింగ్‌కు దూరమైనా, మజ్లిస్‌కు ఓటు వేసినా వారి రాజకీయ భవిష్యత్ ఖతమేనని వార్నింగ్ ఇచ్చారు. వక్ఫ్‌పై మజ్లిస్ బహిరంగ సభను కాంగ్రెస్ ప్రయోజిత కార్యక్రమమని ఆయన అభివర్ణించారు. దమ్ముంటే తెలంగాణలో వక్ఫ్ ఆస్తులు, ఆదాయ వ్యయాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని బండి డిమాండ్ చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో విజయం సాధించాలంటూ బర్కత్‌పుర బీజేపీ సిటీ కార్యాలయంలో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనుసరించాల్సిన విధానాలపై పలువురు నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ఈ ఎన్నికలో గెలుపు కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

# నోటీసులు కొందరికేనా?

- రీపోస్ట్ చేసిన అందరినీ విచారిస్తారా..
- సమ న్యాయానికి అర్థం ఏంటి..
- పోలీసుల నోటీస్‌పై స్మితా సబర్వాల్ స్పందన
- ఎంపిక చేసిన వాళ్లకేనా అని ప్రశ్న

హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):



కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించిన అంశంలో గచ్చిబౌలి పోలీసులు జారీ చేసిన నోటీసులకు ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ స్పందించారు. గచ్చిబౌలి పోలీసు అధికారుల విచారణకు పూర్తిగా సహకరించానని, బీఎన్ఎస్ఎస్ చట్టం ప్రకారం చట్టాన్ని గౌరవిస్తూ తన వివరణాత్మక ప్రకటన ఇచ్చినట్లు తెలిపారు. చట్టాన్ని గౌరవించే బాధ్యతగల వ్యక్తిగా సమాధానమిస్తున్నానంటూ స్మితా సబర్వాల్ ఎక్స్‌లో చేసిన మరో పోస్ట్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తాను రీపోస్ట్ చేసిన పోస్ట్‌ను మరో 2 వేల మంది సైతం రీపోస్ట్ చేశారని, అందరికీ నోటీసులు ఇచ్చి విచారిస్తున్నారా? అని ప్రశ్నించారు. అలా కాకుండా ఎంపిక చేసుకున్న కొంతమందికి మాత్రమే నోటీసులు జారీ చేశారా? అలా చేస్తే సమన్యాయం ఎక్కడ? అన్న ప్రశ్నను లేవనెత్తారు. అందరిపై ఒకే రకమైన చర్యలు తీసుకుంటున్నారా లేదా అన్నదానిపై స్పష్టత కోరినట్లు చెప్పారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములు ప్రభుత్వానివేనని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం అక్కడ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఈ భూముల్లో చెట్లు నరుకుతూ బయో డైవర్సటీని దెబ్బ తీస్తున్నారంటూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు ఆందోళన చేపట్టారు. చెట్ల నరికివేతతో అక్కడ ఉన్న జింకలు, నెమళ్లు జనావాసాల్లోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఆ సమయంలో హాయ్ హైదరాబాద్ అన్న ఎక్స్ ఖాతా నుంచి ఆ భూముల్లో పెద్ద సంఖ్యలో బుల్డోజర్లు, వాటి ఎదురుగా జింకలు, నెమళ్లు ఉన్నట్టుగా ఒక ఫొటో పోస్ట్ అయ్యింది. ఈ ఫొటోను ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ రీ పోస్ట్ చేశారు. కంచె గచ్చిబౌలి భూముల అంశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించిన ఫేక్ ఫొటోలు, వీడియోలు పోస్ట్ కావడంపై గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదులు అందాయి. పోలీసులు బీఆర్ ఎస్ నాయకులు క్రిశాంక్, కొణతం దిలీప్‌లపై కేసు నమోదు చేశారు. ఇద్దరికీ నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టారు. ఇదే ఫొటోను రీపోస్ట్ చేసిన స్మితా సబర్వాల్‌కు సైతం పోలీసులు నోటీస్ జారీ చేశారు. దీనిపై స్పందించిన స్మితా శనివారం తన వివరణను పోలీసులకు పంపించారు. తాను ఎలాంటి ఫొటోలు క్రియేట్ చేయలేదని, హాయ్ హైదరాబాద్ ఖాతా నుంచి పోస్ట్ అయిన ఫొటోను రీ పోస్ట్ మాత్రమే చేశానని అందులో పేర్కొన్నారు. తనతో పాటు మరో 2 వేల మంది కూడా దీన్ని రీపోస్ట్ చేసినట్టుగా తెలిపారు. అందరికీ నోటీసులు జారీ చేస్తున్నారా? అందరినీ విచారించనున్నారా? అన్న ప్రశ్నలు సంధించారు. అలా కాకుండా ఎంపిక చేసిన వారికి మాత్రమే నోటీసులు ఇస్తే ఇక సమ న్యాయానికి అర్థం ఎక్కడ? అని ప్రశ్నించారు.

## ఆ చిన్నారి మాటలకి కంటతడి
# పెట్టుకున్న హరీష్ రావు..

- విద్యార్థులు భద్రంగా ఉండాలి.. భవిష్యత్ లో ఎదగాలనే కార్యక్రమంలో హరీష్ రావు..
- తన తండ్రి చనిపోయినా.. తల్లి కష్టపడి చదివిస్తోందని చెప్పి ఏడ్చిన చిన్నారి..
- కంటతడి పెట్టుకున్న చిన్నారిని ఓదార్చిన మాజీ మంత్రి హరీష్ రావు..

హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):

సిద్దిపేట పట్టణంలో విద్యార్థులకు భద్రంగా ఉండాలి.. భవిష్యత్ లో ఎదగాలి అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. తన తండ్రి చనిపోయిన తల్లి చదివిస్తుందని కంటతడి పెట్టుకుంది. ఇక, ఆ చిన్నారి మాటలకి తల్లడిల్లిన ఆయన ఆ పాపను దగ్గరికి పిలిచి ఓదార్చాడు. సదరు చిన్నారితో పాటు హరీష్ రావు కంటతడి పెట్టుకున్నారు.

ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. జీవితమంటే మార్కులు, ర్యాంకులు కాదు.. జీవిత పాఠాలు నేర్పాలని మహాత్మా గాంధీ అన్నారు.. అమ్మ నాన్న చెప్పిన మాట వింటే తలెత్తుకొని బతుకుతారు అని



తెలియజేశాడు. ఇక, స్టూడెంట్స్ సెల్ ఫోన్లు ఎక్కువగా వాడకండి.. పుస్తకాలు చదవండి అని పేర్కొన్నారు. అలాగే, మాతృభాషను మర్చిపోవొద్దు.. తెలుగు చదవడం, రాయడం నేర్చుకోవాలి ప్రతి ఒక్క విద్యార్థి అని హరీష్ రావు చెప్పుకొచ్చారు.

# కుప్పకూలిన బతుకులు

- దేశ రాజధానిలో ఘోర విషాదం
- భవనం కూలి 11 మంది మృతి
- 14 మందిని కాపాడిన రెస్క్యూ సిబ్బంది
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- ప్రధాని మోదీ సహా ప్రముఖుల విచారం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** ఢిల్లీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం ఈశాన్య ఢిల్లీలోని ముస్తఫాబాద్ ప్రాంతంలో ఓ నాలుగు అంతస్తుల భవనం కూలింది. ఈ దుర్ఘటనలో ఏకంగా 11 మంది ప్రాణాలు కోల్పోయారు. శిథిలాల కింద చిక్కుకున్న మరో 14 మందిని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి రక్షించారు. క్షతగాత్రులను సమీపంలోని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఉదయం 3.02 గంటల సమయంలో భవంతి కూలిందని పోలీసులు ప్రకటించారు. ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది, ఢిల్లీ పోలీసులు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నారని వివరించారు. కూలిన భవంతి ఇరుకుగా ఉన్న ప్రాంతంలో ఉండడంతో రెస్క్యూ ఆపరేషన్‌లో ఇబ్బందులు ఎదురయ్యాయని, యంత్రాలను అక్కడికి తరలించడంలో సమస్యలు ఎదురయ్యాయని ఎన్డీఆర్ఎఫ్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. బిల్డింగ్ కూలిపోవడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్టు ఢిల్లీ పోలీసులు ప్రకటించారు.

**ప్రముఖుల సంతాపం**

ఈ ఘటనపై ప్రధాని మోదీ, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా విచారం వ్యక్తం చేశారు. భవనం కూలడానికి బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. సమగ్ర దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేశామంటూ సోషల్ మీడియా వేదికగా ఆమె ప్రకటించారు. దురదృష్టకర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేయస్తున్నానని అన్నారు.

**అనధికార అనుమతులు**

అనధికారికంగా భవంతుల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారంటూ అధికారులపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంతటి దారుణ విపత్తుకు కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా, బిల్డింగ్ కూలిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. భవనం కూలిన తర్వాత ఆ ప్రాంతంలో దట్టమైన దుమ్ము, ధూళి ఆవరించాయి. ఆ బిల్డింగ్ చుట్టుపక్కల కాలుష్యం మరింత పెరిగిపోయింది.






## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి డి.నాగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి సందర్శించారు. సంఘం అధ్యక్షులు రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని అరబెట్టుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తున్నందున తమ ధాన్యరాశులపై టార్పలిన్లు కప్పుకోవాలని కోరారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రంలో లారీలు రావడానికి మట్టి పోయించవలసినదిగా సంఘ అధ్యక్షుల ని కోరగా వెంటనే స్పందించి మట్టిని పోయించవలసినది గా కార్యదర్శి కి తెలుపనైనది.ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వై.రమేష్,ఇంచార్జ్ అనిల్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల ఉపాధి బకాయిలను వెంటనే ఇవ్వాలి

- **పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి.**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నర్సిములు డిమాండ్.**

**కొండాపూర్,ఏప్రిల్ 19 (ప్రజాక్షేత్రం):**కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ని ర్వీర్యం చేస్తూ ఉపాధి హామీ నుండి కూలీలను దూరం చేస్తుందని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.నర్సిములు అన్నారు. కొండాపూర్ మండలం సిహెచ్ కోనాపూర్ గ్రామంలో పర్యటించి కూలీల ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ కూలీలకు ఇబ్బందులు మోపుతోందని అన్నారు.నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం(ఎన్, ఎమ్, ఎమ్,ఎస్) తీసుకువచ్చి పని ప్రదేశంలో ఫోటోలు తీయడం వలన కూలీలకు రోజు హాజరు పడడం లేదని అన్నారు.15 రోజుల్లో ఉపాధి హామీ డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతుంటే 2 నెలలైనా కూలీ డబ్బులు ఇవ్వకపోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.చేసిన పనికి డబ్బులు రాక కూలీలు అప్పులు చేసి కుటుంబాలను నడుపుతూ నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం చెరువులు, కుంటలు,వాగులు,కాలువలు లాంటి పనులను తొలగించి చిన్న చిన్న పనులను చూయించడంతో కూలీలకు పనులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం నిర్ణయించిన రోజుకు రూ300 కూలీ ఎక్కడ రావడం లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 కు పెంచాలని అన్నారు.పనులు నిర్వహిస్తున్న క్రమంలో దెబ్బలు తగిలిన కూలీలను ఏపీఓ,పిడిలు ప్రభుత్వ హాస్పిటల్ లో జాయిన్ చేసి చికిత్స అందించాలని అన్నారు.మెడికల్ కిట్లు లేకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మెడికల్ కిట్లను వెంటనే పని ప్రదేశంలో ఉంచాలని అన్నారు. రెండు నెలల బకాయిలను వెంటనే ఇవ్వాలని,ప్రతివారం కూలీలకు డబ్బులు చెల్లించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూలీలు శివయ్య, ఆంజనేయులు,దేవమ్మ, సుశీల,బుచ్చయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన
# మంత్రి దామోదర్ రాజనర్సింహ.

**అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం**



**కొండాపూర్,ఏప్రిల్ 19 (ప్రజాక్షేత్రం):**అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.శనివారం సంగారెడ్డి లో జరిగిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజ నరసింహ ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం వస్తుంది అన్నారు.15 నెలల కాలంలో ఎన్నో రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పథకాలు అందేలా వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు ప్రజలకు ఏం చేయాలో అన్ని చేస్తున్నామని మంత్రి తెలిపారు.అయినా వాటిని చెప్పుకోవడం లేదన్నారు.ప్రజలకు ఏమి కావాలో తెలుసుకొని వారిని ఆదుకునే పథకాలను తీసుకొచ్చే ఉద్దేశంతో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుంది అన్నారు.అత్యంత వెనుకబడిన వారిని ఆదుకోవడం సామాజిక న్యాయం చేయడం ద్వారా వర్గీకరణ ఫలాలు అందరికీ అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పార్టీలకు రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.ఒకవైపు వేల సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేస్తూ మరోవైపు నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కల్పన కోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా సబ్సిడీ లోన్లు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు.ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. త్వరలో మరో 20 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు తెలిపారు. సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 500 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్,టి జి ఐ ఐ సి నిర్మల జగ్గారెడ్డి,స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, కొండాపూర్ తాసిల్దార్ అశోక్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి,టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి, కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేద పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక భోజనం ఏర్పాటు

**ప్రజాక్షేత్రం కొమురవెల్లి 19 ఏప్రిల్**

ఈరోజు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధీనంలో నిర్వహించబడుచున్న వేద పాఠశాల నందు వేద పాఠశాల విద్యార్థులకు నూతనముగా ప్రత్యేక భోజనం ఏర్పాటు చేయుటకు శ్రీమతి అన్నపూర్ణ కార్యనిర్వాహణాధికారి గారు ప్రారంభించిన ఇట్టి కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున గారు ఏ ఈ ఓ బుద్ధి శ్రీనివాస్ గారు పర్యవేక్షకులు శ్రీరాములు గారు ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి మరియు ఏఈ భాస్కర్ రావు గారు మరియు ఆలయ అర్చకులు వేద పాఠశాల విద్యార్థులు పాల్గొనినారు.




## భూమాత పోర్టల్ లతో భూమి సమస్యలు తొలగిపోవాలి

- **మండల తహసీల్దార్ సునీతా ఎలిజబెత్**
- **మండల అధికారులతో భూ మాత పోర్టల్ పై సమావేశం**

**ఖమ్మం,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా భూ భారతి చట్టం రైతుల చుట్టం కార్యక్రమం శ్రీకారం చుట్టారు.మండల కేంద్రమైన ముదిగొండలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో శనివారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ భూ మాత చట్టంతో భూమి సమస్యలు తొలగిపోవాలన్నారు. మండల అధికారులకు భూమాత చట్టంపై మండల, గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. చట్టంపై పూర్తి స్పష్టత వచ్చేలా అధికారులు చర్యలు తీసుకొవాలన్నారు. రెవిన్యూ సదస్సులు చేపట్టి ప్రజల్లో చట్టంపై విస్తృత అవగాహన కల్పించడానికి ఈ నెల 22న మండలలోని నవతేజ పంక్షన్ హల్ నందు నిర్వహించనున్నారు. ప్రతి రైతు సమస్యని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయండి. మండలంలో ఏ ఒక్కరూ ఇకపై భూమి సమస్యలను ఎదుర్కోవద్దు. మండల వ్యాప్తంగా ఉన్న భూమి సమస్యలు లేని మండలంగా తీర్చి దిద్దేందుకు అందరం కృషి చేద్దాం అని అన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కరపత్రాలను, పోస్టర్లను అందజేసిభూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలోని కీలక అంశాలు, తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, తప్పుచేసిన అధికారులపై ఎలాంటి చర్యలు, సివిల్ కోర్టుల పాత్ర, న్యాయ సహాయం, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డులు తదితర చట్టంలోని అంశాలను విశదీకరించి, రెవెన్యూ, మండల అధికారులకు అవగాహన కల్పించారు. మండల అధికారుల సందేహాలను తహశీల్దార్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ నాగ లక్ష్మి,ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, ఎంపీఓ వాల్మీకి కిషోర్, ఏపీవో కల్పన, భూ మాత ఆపరేటర్ ప్రవీణ్, ఆయా గ్రామ సెక్రటరీలు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ కి ఘన సన్మానం

**జమ్మికుంట,ఏప్రిల్ 19 (ప్రజాక్షేత్రం):**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ నూతన అధ్యక్షుడిగా నియామకమైన అంబాల శ్రీనివాస్ ను కరీంనగర్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఆర్ఎంపీ డాక్టర్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అంబాల శ్రీనివాసుకి అభినందనలు తెలియజేశారు.ఆత్మీయ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మురహరి బుద్ధారం,ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రావడం జరిగింది. శ్రీనివాస్ ని ఘనంగా సన్మానం చేసి, ప్రశంసలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ మణికంఠ, ఉపాధ్యక్షులు రాజు,మహిళా విభాగం అధ్యక్షులు మన్నే శరణ్య రెడ్డి, 1ఆర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలిఎస్సై ఎస్ లక్ష్మి కాంతం

**పోలీసులు పేరు చెప్పి డబ్బులు అడిగితే ఎవరూ స్పందించవద్దు**



**ప్రత్తిపాడు,ఏప్రిల్ 19 (ప్రజాక్షేత్రం):** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం పోలీసులు పేరు చెప్పి ఫోన్ పే లేదా ఇతర డిజిటల్ యాప్స్ ద్వారా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ పోలీసులమని మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేసే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మండలంలొ ప్రజలు ఎవరూ పడొద్దని విజ్ఞప్తి చేశారు. అక్రమార్జనే ధ్యేయంగా ఈజీ మనీకి అలవాటు పడిపోయి ఎస్సై గారు హాస్పిటల్లో ఉన్నారని,హెడ్ కానిస్టేబుల్ కి యాక్సిడెంట్ అయ్యిందని లేదా మా కానిస్టేబుల్ ఆపదలో ఉన్నారంటూ రకరకాల కారణాలతో మిమ్మల్ని ఫోన్ పే చేయమన్నారని స్టేషన్ సిబ్బంది మాట్లాడుతున్నారంటూ ఎవరైనా ఫోన్ చేసి మిమ్మల్ని డబ్బులు అడిగితే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని,1930 లేదా 112కి ఫోన్ చేసి ఆన్లైన్ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనే డబ్బులు కావాలని ఫోన్ పే చేయండని ఎవరని అడగరని,నకిలీ కాల్స్ చేసే వారి భరతం పట్టాలంటే ప్రజల సహకారం కూడా ఉండాలని, ఇటువంటి సైబర్ నేరాల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు.

## కల్వారి టెంపుల్ లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**జమ్మికుంట,ఏప్రిల్ 19 (ప్రజాక్షేత్రం):**హుజురాబాద్ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో కల్వరి టెంపుల్ లో చర్చి ఫాదర్ రెవ. డాక్టర్ పి.ఆర్. నెల్సన్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి.యేసు మరణించిన రోజును ప్రపంచమంతా గుడ్ ఫ్రైడే ఆరాదనలు జరుపుకుంటారు .ఈ వేడుకల్లో యేసు సిలువపై పలికిన మాటలను సంఘ సభ్యులు బోదిస్తారుబండ ప్రియాంక బండ మాధవి బొడ్డు హర్షవర్ధన్ బండ స్నేహ శనిగరపు ప్రవీణ తిరుగమల్ల కవితకూచన విష్ణువర్ధన్ లు బోదించారు.40 రోజుల ఉపవాసం దినముల దీక్ష విరమణ లో భాగంగా మాడుగుల ఆశీర్వాదం స్నేహితుడు సురేష్ సుజాత దంపతులు ఫ్రూట్స్ ను, నెల్సన్ పాస్టర్ కుటుంబం నుండి ఎగ్ పప్స్,బండ రమేష్ మాధవి దంపతుల నుండి జ్యూస్ ను సంఘ సభ్యులందరికి అందించారు. ఫాదర్ నెల్సన్ గుడ్ ఫ్రైడే ప్రత్యేక సందేశాన్ని అందించారు.సంఘ క్వయర్ పాటలతో సంఘసభ్యులు కన్నీటితో క్రీస్తును ఆరాధించారు.ఫాధర్ దంపతులు అందరికి ప్రత్యేక ప్రార్తనలు చేశారు.



## గోపరాజు పల్లి లో పోషణ పక్వాడ కార్యక్రమం:అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ

**వలిగొండ,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం వెలువర్తి సెక్టార్ పరిధిలో గోపరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం రోజున పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ బాలమణి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కచ్చితంగా ప్రతి ఒక్కరు కూడా గర్భిణీ స్త్రీ 4 ఏ ఎన్ సి చెకప్ లు చేయించుకోవాలని అన్నారు. ఐరన్ కాల్షియం టాబ్లెట్లు కచ్చితంగా ఉపయోగించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపరాజు పల్లి అంగన్వాడి టీచర్ సలిగంజి మణెమ్మ,చిత్తాపురం అంగన్వాడీ టీచర్ మంజుల,గ్రామ సెక్రెటరీ నవనీత,ఏఎన్ఎం వినోద, సుస్మిత,ఆశ నీరజ,ఆయా దేవేంద్ర,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలి:మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి


**వలిగొండ,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని బోనగిరి మాజీ శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు భారీగా జన సమీకరణ చేపట్టాలని అన్నారు.ప్రతి గ్రామంలో నుండి దండుగా కదిలి రావాలని కోరారు.పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను పండుగలా జరుపుకోవాలని ఏడాది పాటు సంబరాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి గ్రామములో ప్రతి వాడలో గులాబీ జెండా ఎగరవేయాలని రాష్ట్రములో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని అన్నారు.ప్రజలంతా అసంతృప్తిగా ఉన్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,మాజీ జడ్పిటిసి మొగోల్ల శ్రీనివాస్,పిఏసిఎస్ చైర్మన్ సుర్కంటివెంకట్ రెడ్డి,మచ్చగిరి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్ధసాని కిరణ్ రెడ్డి, పడమటి మమత నరేందర్రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దెలమంజుల నాగరాజు ,మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్ ,మాజీ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి,పిట్టల విజయలక్ష్మి,అధ్యక్షులు కార్యదర్శులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత

**వలిగొండ,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**

వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన గంగాధరి శ్రీనివాస్,గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కాగా శనివారం రోజున ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి,శ్రీనివాసులు పరామర్శించి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయనకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయము అందజేస్తున్న ఏజేఆర్ సేవల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# వ్యర్థాలను రీసైకిల్ చేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

ఏలూరు జిల్లా,ఏప్రిల్ 19 (ప్రజాక్షేత్రం):చింతలపూడి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కమిటీ ఆధ్వర్యంలో కళాశాలలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తు కోసం ఈవ్యర్థాలను రీసైకిల్ చేయాలి అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ వ్యర్థాల అంటే విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ వస్తువులు ఎప్పటికీ వినియోగం కానివి అని, వీటి వల్ల నేల,నీరు,నింగి కాలుష్యం అవుతాయని, అందువల్ల ఈ వ్యర్థాలను రీసైకిల్ చేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని తెలియజేసారు. ఇది వ్యర్థం కాదు,వనరుఅని దీనిలో అనేక విలువైన లోహాలు ఉంటాయి అని వైస్ ప్రిన్సిపాల్ యన్.జె.కే నరేంద్ర కుమార్ అన్నారు.ఈ వేస్ట్ మేనేజ్మెంట్ పై బొటని అధ్యాపకుల ప్రయోగాత్మకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.తదుపరి వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఈ వెస్ట్ ను సేకరించి వేరుపరుచారు.ఈ కార్యక్రమంలో యన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ జీ.జె మౌనిక,వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి




**ఖమ్మం,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం,ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. 101మంది లబ్ధిదారులకు సుమారు రూ. 35లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు.అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

# వేద పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక భోజనం ఏర్పాటు

**ప్రజాక్షేత్రం కొమురవెల్లి19 ఏప్రిల్** ఈరోజు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధీనంలో నిర్వహించబడుచున్న వేద పాఠశాల నందు వేద పాఠశాల విద్యార్థులకు నూతనముగా ప్రత్యేక భోజనం ఏర్పాటు చేయుటకు శ్రీమతి అన్నపూర్ణ కార్యనిర్వాహణాధికారి గారు ప్రారంభించిన ఇట్టి కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున గారు ఏ ఈ ఓ బుద్ధి శ్రీనివాస్ గారు పర్యవేక్షకులు శ్రీరాములు గారు ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి మరియు ఏఈ భాస్కర్ రావు గారు మరియు ఆలయ అర్చకులు వేద పాఠశాల విద్యార్థులు పాల్గొనినారు.



# రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగందర్

**ఖమ్మం,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ ర్యాలీని జిల్లా కన్వీనర్ పాస్టర్ చల్లగుండ్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ తుమ్మల యుగందర్ , తుంపాల కృష్ణ మోహన్ లు పాల్గొని జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపి యేసు క్రీస్తు ప్రభువు మరణించి తిరిగి బ్రతకడం గొప్ప విషయం.ఈ గొప్ప దేవుడిని మనం ఆరాధించడం చాలా మంచిది. ప్రభువు ఆశీర్వాదాలు మనకందరికీ వుండాలని ఆకాంక్షించారు.జి టి ఎస్ ఎస్ సంస్థ రెవరెండ్ బిషప్ జాకబ్ ప్రారంభం ప్రార్థన చేశారు.ఈ ర్యాలి ఖమ్మం పట్టణములోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి ట్యాంక్ బండ్ వరకు కొనసాగింది.ఈ కార్యక్రమములో చాలా మంది ప్రముఖులు పాస్టర్స్ ఎర్నెస్ట్ పాల్,ఏర్పుల ప్రభాకర్ రావు, జాకబ్ ఐపిసి,ప్రభు ప్రకాష్, వేముల సత్యం,చిన్ని డేవిడ్, రమేష్ పాల్,జయరావు, సురేష్,ఆనంద్ పాల్,తిమోతి, బాలస్వామి,పాల్ సంజీవరావు,పాల్ రాజ్, సామ్యేల్ ఫిన్ని,రవికిరణ్, ఐజెక్,శ్యామ్ బాబు,పాల్ చర్చి పెద్దలు,క్రైస్తవులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని రన్ ఫర్ జీసస్ ర్యాలీని విజయవంతం చేశారు .




# కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ఆశయ స్ఫూర్తితో ఉద్యమిద్దాంకార్మిక, కర్షక రాజ్యాన్ని స్థాపిద్దాం

- **ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్**
- **జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**

**బెల్లంపల్లి ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐ(యు) పార్టీ అమరవీరుల స్థూపం వద్ద అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ నాలుగవ వర్ధంతిని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ కామ్రేడ్ మహమ్మద్ గౌస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో ఉన్నత చదువులు చదివి విద్యార్థి దశ నుండే వామపక్ష విద్యార్థి ఉద్యమాల వైపు ఆకర్షించబడి, పార్టీలో చేరి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసి, సామాన్య కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా ఎన్నుకోబడి ఈ దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా సోషలిజం, కమ్యూనిజం రావాలని, లాల్ జెండా నీల్ జెండా ఏకం కావాలని, చీలికలు పేలికలుగా ఉన్న ఎర్రజెండాలని ఏకం కావాలని, ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరాలని కాంక్షించిన, ఎన్నో అలుపెరుగని మిలిటెంట్ పోరాటాలు చేస్తూ, ఎన్నో అక్రమ కేసులను, నిర్బంధాలను ఎదుర్కొంటూ, తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు ప్రజలకే తన జీవితాన్ని అంకితం చేసి పని చేసిన మహోన్నతమైన నాయకుడు కామ్రేడ్ మహమ్మద్ గౌస్ అని, కమ్యూనిస్టుమేధావి, సైద్ధాంతికవేత్త, పోరాటాల వెలుగు, ప్రజల మనిషి గౌస్ అని, ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని, ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేయలేరని, యావత్తు ప్రజానికం ఆయన స్ఫూర్తిని అందిపుచ్చుకుని ఆయన ఆశయాల బాటలో పయనించాలని అపుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,సతీష్, రాజశేఖర్, ఆకాష్, వేణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణలో రేవంత్ రెడ్డి వల్ల మాదిగలకు న్యాయం, ఆంధ్రలో మందకృష్ణ వల్ల అన్యాయం:పిడమర్తి రవి

**నల్గొండ,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**

నియోజకవర్గాలల్లో ఎస్సీ వర్గీకరణ అమలు విజయోత్సవ సభలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ:ముప్పై సంవత్సరాల మాదిగల నిర్విరామ పోరాట ఫలితంగా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణలో ముఖ్యమంత్రి వల్లనా మాదిగలకు న్యాయం జరుగుతుంటే ఆంధ్రప్రదేశ్ లో మందకృష్ణ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రోస్టర్ పాయింట్ 6శాతం కాకుండా 7 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మందకృష్ణ మాదిగ కృషి చేయాలని సూచించారు.వర్గీకరణ విజయోత్సవ సభకు ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు వచ్చి పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ లో జిల్లాల వర్గీకరణ జీవో వచ్చిన తర్వాత, తెలంగాణలో కూడా జిల్లాల వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పిడమర్తి రవి డిమాండ్ చేశారు, ఈ సంబరాల కార్యక్రమంలో మాదిగ జేఏసి జిల్లా అద్యక్షులు కురుపాటి సుదర్శన్,యూత్ రాష్ట్ర అద్యక్షులు నక్క మహేష్, ఓయూ అద్యక్షులు జోగు గణేష్,సంజీవ,విజయ్, జంగయ్య,జగన్,సమ్రాట్ కిరణ్,శంకర్,రవి,చిరంజీవి, రవి,హరికృష్ణ,లక్ష్మణ్,కత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి**

**మొయినాబాద్,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు ధారెడ్డివెంకట్ రెడ్డి ముఖ్య నాయకులు,కార్యకర్తల సమక్షంలో చలో వరంగల్ ఏప్రిల్ 27ఎల్కతుర్తి హన్మకొండలో జరిగే రజతోత్సవ సభ వాల్ పోస్టర్ను రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి ఆవిష్కరించారు.అంతరం ఆయన మాట్లాడుతూ 2014 జూన్ 2 నుండి 2023 డిసెంబరు 6 వరకు 9 సంవత్సరాల187రోజులపాటు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, స్వాతంత్ర్యానికి పూర్వం నుండి 2023 వరకు అత్యధికకాలం ముఖ్యమంత్రిగా కొలువుదీరిన తెలుగు నాయకుడిగా రికార్డు సృష్టించాడు. కేసీఆర్ పాలనలో ప్రజలు సుఖ సంతోషంగా ఉండే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను బ్రస్టు పట్టిస్తుంది హైదరాబాద్ నగరం కళ కళలాడుతుండే ఇప్పుడు బోసి పోయింది.అని ఆయన అన్నారు.వరంగల్ రజతోత్సవ సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు వివిధ గ్రామల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ద రెడ్డీ వెంకట్ రెడ్డి,రవి యాదవ్,మాణిక్ రెడ్డి, కృష్ణారెడ్డి,మహేందర్ రెడ్డి,బస్వాపురం అంజయ్య గౌడ్,సుధాకర్ యాదవ్,కృష్ణ చారి, కుమ్మరి రాము,పూసల పరమేష్,షాబాద్ ప్రవీణ్ కుమార్,రాజు రెడ్డి, నడుమింటి రాములు,విష్ణు గౌడ్, జగన్,దప్పు కరంచంద్, ఆసిఫ్,మధు,రవీందర్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపాం

- **ఇకపై భూ భారతి చట్టంతో ప్రతి సమస్య పరిష్కారం**
- **వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**గత పదేళ్ళుగా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టంతో రైతులకు ఉన్న భూ సమస్యలను గ్రామీణ స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చున ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డా.మల్లురవి, ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టంతో గ్రామాల్లో నెలకొన్న ప్రతి భూ సమస్యను పరిష్కరించుకోవచ్చునని సమస్యలున్న ప్రతి రైతు స్థానికంగా ఉండే తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్.

**ఖమ్మం,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**ఇటీవల అనారోగ్యంతో మరణించిన కామేపల్లి మండల పరిధిలో పండితాపురం గ్రామానికి చెందిన బానోత్ రాములు మరియు రుక్కి తండ గ్రామ పంచాయతీ బండిపాడు గ్రామానికి చెందిన కుర్సం బిక్షంగారి దశదినకర్మ కార్యక్రమాలలో డిసిసిబి డైరెక్టర్,మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ యజమానిలేని లోటు ఆ కుటుంబానికి ఎంతో నష్టమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు.వారి కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, నేనున్నాను అంటూ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, బానోతు భీముడు,బానోత్ వీరన్న,బాసు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్,ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు,మేకల మల్లికార్జునరావు,కుర్సం రవి కుర్సం నాగేశ్వరరావు,కుర్సం శ్రీనివాస్,గుగులోత్ రవి జాటోత్ మంగుతు, ముత్తెబోయిన సత్యనారాయణ,జాటోత్ సుక్కో ,నాగరాజు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హత్య చేయించిన భార్య

- **ఒక కారు 5 సెల్ ఫోన్లు స్వాధీనం**
- **సాంకేతిక పరిజ్ఞానంతో కేసును చేదించిన పోలీసులు**
- **హత్యకేసును చేదించిన అధికారులను సిబ్బందిని అభినందించి ఎస్పీ**
- **5 గురు నిందుతులు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు**

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 19( ప్రజాక్షేత్రం):**కామంతో కళ్లు మూసుకుపోయి అక్రమ సంబంధాలకు అడ్డుగా ఉన్నాడని భర్తను హత్య చేయించిన భార్య సంఘటన పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హత్య వివరాలను వెల్లడించారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి మేస్త్రి పని చేసేవాడు. అతని భార్య సునీత అక్కడే పనిచేస్తున్న శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన అరవింద్ అనే వక్తితో అక్రమసంబంధం పెట్టుకుంది. ఈ విషయం సునీత భర్త రవికి తెలిసి అరవింద్ ను హెచ్చరించడం జరిగింది. అప్పటి నుండి మృతుడు రవి తన భార్యను ఇబ్బంది పెడుతున్నాడు. దీంతో పగ పెంచుకున్న సునీత తన భర్త అడ్డు తొలగించమని అరవింద్ కు చెప్పినది. గత నెల 18.న సాయంత్రం అరవింద్ తన స్నేహితులు అయిన భగవంతు, గిరి ముగ్గురు అయ్యావారిపల్లిలో మద్యం తాగుతూ రవిని చంపాలని పథకం పన్నారు. మరుసటి రోజు 19న అరవింద్ సాయంత్రం సూగూరు లోని తన స్నేహితుడైన భాష కారు తీసుకొని అయ్యావారిపల్లికి వచ్చి మిమ్మల్ని ఎక్కించుకోని సూగూరుకి వెళ్ళి ఆంజనేయులు ద్వారా రవిని మద్యం త్రాగడానికని పిలిపించారు. ఊరి బయటకు తీసుకెళ్లి చంపాలని పథకం వేసుకున్నారు. అనుకున్నట్టుగా 19 తేదీ సాయంత్రం అరవింద్ తన స్నేహితుడైన సుగూరుకు చెందిన బాష యొక్క కారు TS 08 GR 6492 ను అవసరం ఉందని తీసుకొని అయ్యవారిపల్లికి వచ్చి భగవంతు, గిరిని ఎక్కించుకొని వెంకటాపురం వచ్చి ఒక కిరాణం షాపులో మద్యం బాటిల్స్ మరియు పథకం ప్రకారం వాటర్ బాటిల్స్ ప్యాకేజీ కవర్ లు మరియు చేతులకు వేసుకోవడానికి నల్ల కవర్స్ తీసుకున్నారు. అక్కడి నుండి సూగూరుకు వెళ్ళి ఆంజనేయులుతో రవికి ఫోన్ చేయించి మద్యం త్రాగుదామని అంబేద్కర్ బొమ్మ దగ్గరకి పిలిపించారు. రవిని కారులో ఎక్కించుకుని కొత్త సూగుర్, పాత సూగుర్ మధ్యల గల శ్మశానవాటిక దగ్గర కూర్చుని మద్యం తాగుతూ రవికి ఎక్కువ తాగించి మత్తులోకి వెళ్ళేలా చేశారు. రాత్రి 08:00 గంలకు పథకం ప్రకారం అందరూ కలిసి రవి ముఖానికి ప్లాస్టిక్ కవర్లు చుట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపేశారు. ఎవరికీ అనుమానం రాకూడదని కొత్తసూగూరు ఊరి బయట రోడ్ పక్కన శవాన్ని ఉంచి, నేరానికి ఉపయోగించిన ప్లాస్టిక్ కవర్లను బూడిదపాడు దగ్గర వాగులో పడవేసి వెళ్లారన్నారు. . ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాలతో సవాల్ గా తీసుకొని కేసును చేదించి నిందితులను పట్టుకున్నారు. వారి నుండి ఎటియోస్ కారు,5 సెల్ ఫోన్లు. నగదును మరియు బంగారు వస్తువులను స్వాదీనం చేసుకున్నారు. ఈ కేసుకు సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బంది వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, కొత్తకోట సీఐ, రాంబాబు, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, వెంకటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుళ్లు, మురళి, వెంకట్రాములు, నరసింహ, మధు, బాలరాజు, మహిళ కానిస్టేబుల్, అనిత, ఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# రేగడి మద్దికుంటలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం..!

**సుల్తానాబాద్, ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**


సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్ది కుంట గ్రామంలో శనివారం జూనియర్ సివిల్ జడ్జి డి.గణేష్ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరయ్యారు. పలు సెక్షన్ల క్రింద నమోదయ్యే చట్టపరమైన చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతి రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి బి.భూమయ్య మరియు న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రైతులను రాజులు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం..!

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం ):**తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులందరినీ రాజులుగా చేయటమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండలంలోని కందునూరిపల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు, చిలుక సతీష్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయండి

- ఉద్యమకారులు భారీగా తరలిరావాలి
- ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి
- ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ పిలుపు

**సుల్తానాబాద్ / ఓదేల, ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం ):**ఈనెల 21న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీకి పెద్ద సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గుడి ఆవరణలో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం 2001నుండి 2014 పార్లమెంట్ లో బిల్లు పాస్ అయ్యే వరకు ఎన్నో ఉద్యమాలు చేశామని, రాష్ట్రం కోసం ఎన్నో లాఠీ దెబ్బలు తిన్నామని, ఎన్నో రోజులు జైలు జీతాలు గడపమని రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయి అని ఎన్నడు వెనక్కి పోకుండా ఉద్యమాన్ని ఊపిరిగా చేసి రాష్ట్రం కోసం కష్టపడ్డామని ఐలయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఏప్రిల్ 21న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాదులోని సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీకి జిల్లాలోని ప్రతి ఉద్యమకారుడు హాజరుకావాలని మాట్లాడారు. అలాగే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సదాశివ, చర్లపల్లి సురేష్, కుంచం మల్లయ్య, జింకిరి సంపత్, పూల్లా రెడ్డి కందుల అశోక్, సతురి రాజేశం, వెల్యుల కుమారస్వామి, సుంచ్చాల సంపత్, మెర శంకరయ్య, బండారి చంద్రయ్య, ముద్దురి కోమరయ్య, మొగిళి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ భద్రత అగ్నిమాపక వారోత్సవాలు

**గాజువాక,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**

గాజువాక ఆర్కే హాస్పిటల్ యందు ఫైర్ అండ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రమాదాన్ని ఎలా నివారించాలి ఆ విషయాన్ని చేసి హాస్పటల్ సిబ్బందికి చూపించారు.ఈ కార్యక్రమంలో పెద్ద గంట్యాడ అగ్నిమాపక శాఖ సిబ్బంది అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్. ఎన్ సింహాచలం,నాయుడు,వి రాజు,జగన్,ఎం సురేష్,బి అనిల్ పి రవి ,ఆర్కే హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ శ్రీనివాస్,ఆర్కే హాస్పిటల్ డాక్టర్స్ మరియు ఆర్కే హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 15 నెలలకే రేవంత్ రెడ్డి పాలన ఘోరంగా విఫలం

- బీఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ ఖతం
- గ్యారెంటీల అమలులో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం
- దమ్ముంటే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**15 నెలలకే రేవంత్ రెడ్డి పాలన ఘోరంగా విఫలమైందని, గ్యారంటీ అమలులో ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని బి ఆర్ వి ఎస్ రజోత్సవ సభతో కాంగ్రెస్ పని కతం అవుతుందని బి ఆర్ ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంతో పాటు జగత్ పల్లి, మణిగిల్ల, ఆల్వాల్, చిన్న మందడి గ్రామాల్లో వాకిటి శ్రీధర్ అధ్వర్యంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు, రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అందుకే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్రామాల్లో తిరగడానికి జంకుతున్నారని ఎద్దేవా చేశారు.15 నెలల రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి విధ్వంసానికి గురైందని ధ్వజమెత్తారు. ఐదేళ్ళ తన పదవీకాలంలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ, చేరువుల మరమ్మత్తు మెడికల్ కాలేజ్, జె.ఎన్.టి.యు కాలేజ్,అగ్రికల్చర్ కాలేజ్,లక్ష ఎకరాలకు సాగు నీళ్ళు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఆగిపోయి, సంక్షేమ పథకాల కోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,



అందుకే ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేణు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మణిగిల్ల శ్రీనివాస్ గౌడ్, గోపాల్ పెట్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు, సింగిల్ విండో ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, గొర్ల కాపరుల డైరెక్టర్ నాగేంద్ర యాదవ్, చిట్యాల రాము, కోట్ల వెంకటేష్, శివ గౌడు మరియు లక్ష్మణ్ గౌడ్, సేనాపతి, బిఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు కుట్టు మిషన్లు,సర్టిఫికెట్లు అందజేత

**నారాయణపురం,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**

నారాయణపురం మండల కేంద్రంలో అభయ పౌండేషన్, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం గత మూడు నెలలుగా శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈరోజు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు మరియు సబ్సిడీ కింద కుట్టు మిషన్లు అభయ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకు బాలచందర్ శిక్షణ కేంద్రానికి సహకరించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి తో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగు బాలకృష్ణ,గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి,రాచకొండ రమేష్‌బాబు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య,చిలువేరు పాలా అంజయ్య,గునిగంటి రాజు,దూసరి వెంకటేష్ గౌడ్, బద్దుల యాదగిరి యాదవ్, ఆంధ్రప్రభ విలేకర్ కొండా శ్రీకాంత్ గౌడ్,విలేఖరి సింగం కృష్ణ,యువజన కాంగ్రెస్ కార్యదర్శిలు ఉప్పల నాగరాజు,కొండా నవీన్ గౌడ్, శికిలామెట్ల శివప్రసాద్, బానోతు కిరణ్ నాయక్,ఈసం శివ,అభయ ఫౌండేషన్ సభ్యులు మండల,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుదాం

**ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు**

**చౌటుప్పల్,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**చౌటుప్పల పురపాలికలోని చందన పాఠశాలలో తేదీ 19 ఏప్రిల్ 2025 రోజున పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశము ఏర్పాటు చేసి యు. కే . జి. పూర్తి చేసిన విద్యార్థులకు కాన్వకేషన్ ధృవీకరణ పత్రముల పంపిణీ కార్యక్రమం నిర్వహించడము జరిగినది. ముఖ్యఅతిథి,ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ చిన్నారుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.రేపటి ఉత్తమ పౌరులుగా పిల్లలను తీర్చిదిద్దడం మన ముఖ్యమైన విధి అని పేర్కొన్నారు. పిల్లలను అత్యంత సహనంతో సమయం కేటాయించి చదివించాలన్నారు. కార్యక్రమంలో చందన స్కూల్ డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ మాట్లాడుతూ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను విద్యార్థులు నిశితంగా పరిశీలించి వారి అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. ముఖ్యంగా వార్తాపత్రికల ను కొని చదివే అలవాటు తల్లిదండ్రులు నిత్యం పాటించాలని మారుతున్న కాలానుగుణంగా వస్తున్న వైజ్ఞానిక మార్పులను తాము నేర్చుకొని తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం యూకేజీ పూర్తి చేసుకున్న 45 మంది విద్యార్థినీ విద్యార్థులకు కాన్వకేషన్ సర్టిఫికెట్లను కార్యక్రమ ముఖ్య అతిథి, ప్రిన్సిపాల్,మరియు డైరెక్టర్లు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.




# హై స్కూల్ అభివృద్ధిలో మేము సైతం అంటున్న గ్రామ ప్రజలు

- విద్యార్థుల సంఖ్య పెంచడమే మా లక్ష్యం
- జడ్పీ హైస్కూల్ జిహెచ్ఎం మునగాల శ్రీనివాసరావు వెల్లడి

**నాంపల్లి,ఏప్రిల్ 19(ప్రజక్షేత్రం ):**నాంపల్లి మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధిలో గ్రామ ప్రజలమైన మేము తప్పనిసరిగా భాగస్వామ్యం అవుతామని నాంపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ మరియు ముష్టిపల్లి గ్రామ పెద్దలు విష్ణుమూర్తి బడిబాట కార్యక్రమంలో మాట్లాడారు. గత సంవత్సర కాలం నుండి ముష్టి పెల్లి హై స్కూల్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గౌరవ హెచ్ఎం ని ఉపాధ్యాయులను అభినందించారు.శనివారం బడిబాట కార్యక్రమాన్ని ముష్టిపల్లి గ్రామంలో జిహెచ్ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిహెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సమీప గ్రామాల్లో కూడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి జూన్ మాసంలో బడి ప్రారంభంలోని సంఖ్య పెంచే



ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, వీరయ్య, దామోదర చారి, విష్ణు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం ):**సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్కాల ఎల్లయ్య ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రదర్శించారు. సమాజంలో జరుగుతున్న మంచి, చెడు అలవాట్ల గురించి విద్యార్థులు నాటికల రూపంలో పలు వేషధారణలు వేసి, నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ జడ్పీ హైస్కూల్ బాలికల ప్రధానోపాధ్యాయులు తోట దివాకర్ హాజరై, మాట్లాడారు. విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి వహించి, ఉన్నత స్థాయికి ఎదిగేలా లక్ష్యం నెరవేర్చుకోవాలని మాట్లాడారు. అనంతరం పాఠశాలలో 7వ తరగతి విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్కాల ఎల్లయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కల్వల పద్మ,పాఠశాల యాజమాన్యం కే.పద్మ, మహమ్మద్ బేగం,ఎం.సాయిలు,జి. ప్రసన్న కుమారి, డి.ఎన్ హరిప్రియ, సిఆర్పి రామచంద్రం,మాజీ ఉప సర్పంచ్ ఏరుకొండ అరుణ మొండయ్య, మాజీ వార్డు సభ్యులు బండి అంజమ్మ తిరుపతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# స్వామి విద్యానికేతన్ స్కౌట్స్ మరియు గైడ్స్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**గాజువాక,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం ):**ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా డీఈవో ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు జీవీఎంసీ గాజువాక 67వ వార్డు సాయిరాం నగర్ హై స్కూల్ రోడ్ లో గల స్వామి విద్యానికేతన్ హై స్కూల్ ఆధ్వర్యంలో గల కూర్మమ్మ స్కౌట్స్ ట్రూప్ మరియు గైడ్స్ కంపెనీ విద్యార్థిని విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం పాఠశాల పరిసర ప్రాంతం మరియు 67 వ వార్డులో కొంత భాగం లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. స్వామి విద్యానికేతన్ విద్యార్థులు సాయిరాం నగర్ లో గల కాల్వలు పక్కన ఉండే పిచ్చి మొక్కలను పీకి వేయడం నీటి పంపులు వద్ద పేరిక పోయిన నాచు తదితర వ్యర్థాలను శుభ్రం చేయటం, పూల మొక్కలను ట్రిమ్ చేయడం,పరిసరాలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం మరియు విద్యార్థులతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను విద్యార్థులతో చెప్పించడం మరియు పుర ప్రజలకు స్వచ్ఛత ప్రాధాన్యత గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు స్వామి విద్యానికేతన్ ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణస్వామి పాలూరు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ గరిమెళ్ళ పద్మజా పూర్ణ మరియు ఉపాధ్యాయులు తూర్పాటి సూర్యకుమారి,సింగిరెడ్డి లక్ష్మి, సాలపు రూపులత,అచ్యుతని లక్ష్మి వీర కుమార్,మాస్టారు తదితరులు పాల్గొన్నారు.



# నిమ్స్ ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం.. ఎమర్జెన్సీ వార్డులోని పేషెంట్స్!

- **ఎమర్జెన్సీ వార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సిబ్బంది, పేషెంట్స్ భయాందోళనకు గురయ్యారు.**
- **వార్డుల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద వివరాలు తెలియాల్సివుంది.**

**హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ నిమ్స్(నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) అత్యవసర విభాగంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎమర్జెన్సీ విభాగం ఉన్న భవనం ఐదో అంతస్థులో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశారు.

**భయాందోళనలో రోగులు**

మంటలు అంటుకున్న ఐదో అంతస్తులో రోగులు ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఆస్తినష్టం గురించి ఇంకా అంచనా వేయాల్సి ఉంది. లిఫ్ట్ పక్కన ఉన్న ప్యానల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ వచ్చి మంటలు అంటుకున్నాయని ప్రాథమికంగా గుర్తించారు. అక్కడ వార్డులు కాకుండా ఆడిటోరియం ఉండడంతో రోగులకు ఎలాంటి ఇబ్బంది కాలేదని వైద్యులు తెలిపారు. అయితే నిమ్స్ ఆసుపత్రిలో మంటలు అంటుకున్నాయన్న సమాచారంతో ఎమర్జెన్సీ విభాగంతో పాటు, ఇతర బ్లాక్‌లలో రోగులు, వారి సహాయకులు భయాందోళనకు గురయ్యారు.

అగ్ని ప్రమాద ఘటనపై నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప స్పందించారు. ఐదో ఫ్లోర్ ఆడిటోరియంలో షార్ట్ సర్క్యూట్ వల్ల చిన్న అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. ముందు జాగ్రత్తగా నాలుగో అంతస్తులో కావాలని కరెంట్ ఆపేశామని ప్రకటించారు. నాలుగో ఫ్లోర్‌లోని రోగుల్ని వేరే వార్డుకి షిఫ్ట్ చేస్తున్నామని, ప్రమాదం జరిగిన చోట రోగులు ఎవరూ లేరని బీరప్ప తెలిపారు.

**ఆసుపత్రిలో టపాసుల డబ్బాలు**

షార్ట్ సర్క్యూట్ వల్ల చిన్న అగ్ని ప్రమాదం జరిగింది. ఎవరికి ఏమీ కాలేదు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే నాలుగో అంతస్తులో కరెంట్ ఆపేశాం, అందులో రోగులను వేరే చోటుకు షిఫ్ట్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తాం, ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**డాక్టర్ బీరప్ప, నిమ్స్ డైరెక్టర్**



**ఆసుపత్రిలోకి టపాసులు ఎలా?**

నిమ్స్ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం ఘటనలో పెను ముప్పు తప్పింది. అగ్నిప్రమాదం జరిగిన పక్కగదిలో భారీగా టపాసులున్నాయి. ఆస్పత్రిలో టపాసులు నిల్వ చేయడంపై అధికారులు నివ్వెరపోయారు. మంటలు పక్కగదికి వ్యాపించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. టపాసులకు మంటలు అంటుకుంటే ప్రమాద తీవ్రత పెరిగి ఉండేదని సిబ్బంది చెబుతున్నారు. నిమ్స్ ఆస్పత్రిలోకి టపాసులు ఎవరు తెచ్చారనే కోణంలో విచారణ చేస్తున్నారు.

## హెలిప్యాడ్ వద్ద మంటలు మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం

- **నాగర్‌కర్నూల్‌లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు హాజరైన మంత్రి పొంగులేటి**
- **హెలికాప్టర్ ప్రాంగణంలో చెలరేగిన మంటలు**
- **అప్రమత్తమై మంటలు అదుపుచేసిన పోలీసు, అగ్నిమాపక సిబ్బంది**
- **మంటలను చూస్తూ వెళ్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**నాగర్ కర్నూలు ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** భూ భారతి చట్టం అవగాహన సదస్సు కోసం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో ల్యాండ్ అవుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెలికాప్టర్‌కు ప్రమాదం తప్పింది. హెలిప్యాడ్ సమీపంలో మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన పోలీసులు మంటలను అదుపు చేశారు. శనివారం భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, సంపత్ కుమార్ హెలికాప్టర్‌లో వచ్చారు.

**సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్**

హెలికాప్టర్ కలెక్టరేట్ ప్రాంగణంలో ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేయడంతో పక్కనే ఉన్న ఎండు గడ్డిలో నిప్పు చెలరేగింది. దీంతో 2 మీటర్ల మేర మంటలు వ్యాపించాయి. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై వెంటనే మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. అధికారులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. తర్వాత మిగిలిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించారు.




## విమ్స్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**విశాఖపట్నం,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు శనివారం పరిసరాలను వైద్యులు, సిబ్బంది శుభ్రత చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్య క్రమాన్ని విమ్స్ లో నిర్వ హించారు ఈ కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు ఈనెల థీమ్ అయిన ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలను విమ్స్ పరిసర ప్రాంతాల్లో సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ కార్యా లయాలను శుభ్రం చేసు కోవాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు మేరకు ఆస్పత్రి లో ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు అయినా కంప్యూటర్లు,ఫ్యాన్లు సర్జరీలు చేసే యంత్రాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు.ఎలక్ట్రానిక్ వస్తువులలో విష పదార్థాలు కలిగి ఉంటాయని కాబట్టి పనికిరాని విద్యుత్ పరికరాలను ఎక్కడపడితే అక్కడ పడి వేయడం ద్వారా మానవాళికి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు.పైగా మన చుట్టూ ఉన్న పరి సరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు.ముఖ్యంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చే రోగులకు ఆసుపత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా పరిశుభ్రంగా ఉంటే రోగం వేగంగా తగ్గ టానికి అవకాశం ఉంటుం దన్నారు.ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ పరికరాలు వలన కలిగే అనర్థాలుపై వీడియో ప్రదర్శన చేశారు అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటామని సిబ్బంది చేత డైరెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో ఆస్పత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎట్టకేలకు విశాఖ మేయర్ పీఠం టీడీపీ కైవసం



**విశాఖపట్నం,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయంగా కీలక మలుపు తిరిగింది.విశాఖ మేయర్ గొలగాని వెంకట హరి కుమారిపై ఎన్డీయే కూటమి సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయవంతమైంది.ఈ తీర్మానానికి మేయర్ కు వ్యతిరేకంగా 74 మంది సభ్యులు అనుకూలంగా ఓటేయడంతో,పీఠం కూటమి చేతికి చేరిపోయింది.మేయర్ హోదా నుంచి వెంకట హరి కుమారి తప్పక తప్పే పరిస్థితి ఏర్పడింది.మేయర్ స్థానం టీడీపీ కైవసం చేసుకోవడం ఖాయమనే అంచనాలు బలపడుతున్నాయి.కాగా, కొత్త మేయర్ అభ్యర్థిగా శ్రీనివాసు పేరును పరిశీలిస్తున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

## ఒకే కాన్పులో ముగ్గురు జననం.. తల్లి పిల్లలు క్షేమం



**సూర్యాపేట ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** ఒకే కాన్పులో ముగ్గురుకి జన్మనిచ్చిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. సూర్యాపేట మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన షేక్ షబానా( 22) మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. నాటి నుంచి సంతానం కోసం అనేక హాస్పిటల్స్ తిరిగి అనేక ఇబ్బందులు పడ్డారు. చివరగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీహాన్ హాస్పిటల్ లో సంతాన చికిత్స పొంది గర్భం దాల్చారు. ఆమెకు బీపీ, షుగర్ థైరాయిడ్ తో భాధపడుతూ ఉండటం వలన శ్రీహన్ హాస్పిటల్ డాక్టర్ విజిత గిరిధర్ రెడ్డి హైరిస్క్ ప్రెగ్నెన్సీ గా అడ్మిట్ చేసుకొని సిజేరియన్ చేశారు. ఒకే కాన్పులో ముగ్గురు జన్మించడం జరిగింది (ఇద్దరు మగ శిశువులు ఒక ఆడ శిశువు. 1.8 1.5 1.5) కేజీల బరువు ఉన్నట్లు చెప్పారు. గతంలో కూడా ఎన్నో హైరిస్క్ కేసులు చేసి అందరి మన్ననలు పొందారు. శనివారం తల్లి బిడ్డలను సురక్షితంగా డిశ్చార్జ్ చేశారు. ఈలాంటి కాన్పులు చాలా అరుదుగా జరుగుతుంది అని డాక్టర్.విజిత గిరిధర్ రెడ్డి తెలిపారు. తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు శ్రీహాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గిరిధర్ రెడ్డి అన్నారు. వారి బంధు మిత్రులు సంతోషం వ్యక్తం చేస్తూ డాక్టర్ విజిత గిరిధర్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు.

## అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలి:సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

**గట్టుపల్,ఏప్రిల్ 19(ప్రజక్షేత్రం):** ఏప్రిల్ 30 వ తేది న గట్టుపల్ మండల కేంద్రంలోని ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్లో జరిగే అమరుల సమస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో అమరవీరుల సంస్మరణ సభ జయప్రదం చేయాలని కోరుతూ సన్నాహక సమావేశం టి. గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నే వాడికి భూమి కావాలని, వెట్టిచాకిరి విముక్తి కోసం ఎర్రజెండాలను ఎత్తుకొని వేలాదిమంది కమ్యూనిస్టు కార్యకర్తలు తమ ప్రాణాలు అర్పించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న మునుగోడు ప్రాంత సిపిఎం నాయకులు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రజా ఉద్యమాలలో అగ్రభాగాన ఉండి అమరులులైనారని ఆయన అన్నారు.బిజెపి మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి విరుద్ధంగా రైతులకు నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలు, కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేస్తున్నదని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై వంట గ్యాస్ ధరలు,పెట్రోల్ డీజిల్ ధరలు,వంట నూనెలు, నిత్యవసర సరుకుల ధరలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన ఫర్టిలైజర్ ఎరువులు,పురుగుల మందు ధరలు అన్ని రకాల విత్తనాల ధరలు పెంచి పేద ప్రజలపై విపరీతమైన భారం మోగుతున్నారని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు జరపాలని ప్రజలకు నష్టం కలిగించే విధానాలను ఎండగడుతూ అమరవీరుల ఆశయాల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని రైతులకు, ప్రజలకు కార్మికులకు పిలుపునిచ్చారు.ఈనెల 30 వ తేదిన గట్టుపల్ మండల కేంద్రంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని,పార్టీ కార్యకర్తలు,పార్టీ సానుభూతిపరులు అమరవీరుల కుటుంబాలు కుటుంబ సమేతంగా హాజరుకావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య,సిపిఎం సీనియర్ నాయకులు టి. గోపాల్ రెడ్డి, సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ,సిపిఎం గట్టుపల మండల కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్,కర్నాటి సుధాకర్,అచ్చిన శ్రీనివాస్, మునుగోడు మండల కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి, వల్లూరి శ్రీశైలం, టేకుమెట్ల కృష్ణ,యాదగిరి,నరసింహ, బండారు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**

**నాంపల్లి,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** నాంపల్లి మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు ఇబ్బందిగా కలవకుండా చూడాలి అని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు.శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి మండలం లో మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఇప్పటివరకు సుమారు 70 నుండి 80 మంది రైతులు రాశులు పోసుకొని ఎదురుచూస్తున్నారని అన్నారు.గోనెసంచులు ఇచ్చి సంచుల్లో తేడా లేకుండా కొత్త సంచులు ఇవ్వాలని రైతుల కోరుతున్నారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తేమశాతం చూడకుండా కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు మద్దతు ధర ఇవ్వాలని అన్నారు.అంతే కాకుండా సన్న వడ్ల కే కాకుండా దొడ్డు రకం వడ్ల కుడా రూ.500 బోనస్ ఇవ్వాలి అని గతంలో బోనస్ జామకాని రైతులకు బోనసివ్వాలని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం అకాల వర్షం కారణంగా తడిసినరంగుమారినప్రభుత్వమేబాధ్యతవహించాలనిఅన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వరి ధాన్యాన్ని వేగవంతం చేయాలని ఆయన అన్నారు.పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరాకి రూ.30,000 చొప్పున ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఎండలు ఎక్కువ ఉన్న కారణంగా అక్కడికి వచ్చిన రైతులకి కార్మికులకి నీళ్లు మజ్జిగ ప్యాకెట్లు తింటూ మెడికల్ సౌకర్యం ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయి,సిఓ నితీష్ చంద్ర,బిరుదోజు యాదమ్మ, శేఖర్ రెడ్డి,రైతులు మర్రి యాదయ్య బుంగ రమేష్, నెంబర్ రాములు,సత్తయ్య, నాగేష్,రవి,పర్వతాలు, సైదులు,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరు జిల్లా పోలీస్ యంత్రంగానికి ఆధునిక సాంకేతిక పరికరాలు అందజేత

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 19 (ప్రజాక్షేత్రం):** జిల్లా పోలీసు యంత్రాంగానికి ఆధునిక వంశీ ఫిట్స్ అధినేత అల్లూరి ఇంద్ర కుమార్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో భాగంగా, ప్రముఖ సంస్థ అయిన అవంతి ఫీడ్స్ అధినేత అల్లూరి ఇంద్ర తిరుమల డ్రోన్ ను కుమార్ సుమారు రూ.8 లక్షల విలువగల అధునాతన డ్రోన్‌నుజిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏలూరు రేంజ్ ఐజి శ్రీ జి వి జి అశోక్ కుమార్ ఐపీఎస్ వారి యొక్క చేతుల మీదుగా జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "సమాజ భద్రత మరియు ప్రజల రక్షణలో పోలీసు విభాగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ఈ కాలంలో అత్యంత కీలకంగా మారింది.ఇలాంటి సమయంలో,అవంతి ఫీడ్స్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతను గుర్తించి,పోలీసు విభాగానికి ముఖ్యమైన వనరులను అందించడం అభినందనీయం అన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ,ప్రజల భాగస్వామ్యం మరియు సహకారమే పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయగలదని మేము నమ్ముతున్నాం.అవంతి ఫీడ్స్ చూపిన ఉదారత,ఇతర సంస్థలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది ప్రజల ప్రాణ,ధన రక్షణకు మేము నిరంతరం కృషి చేస్తూ,మరింత నూతన సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటాం అని చెప్పారు. జివి జి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక ప్రతి జ్ఞానం కలిగినటువంటి డ్రోన్ కెమెరాను పోలీస్ శాఖకు అందించడం ఎంతో అభినందనీయమని గతంలో పోలీస్ సిబ్బందితో అనేక రకాల చేసులను చేదించడం జరిగిందని నేటి ఆధునిక యుగములో నేరస్తులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలకు పాల్పడటం జరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ కూడా గౌరవ ముఖ్యమంత్రి వారి యొక్క ఆదేశాలపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ఉద్యోగ నిర్వహణ చేస్తున్నారని గతంలో మారుమూల ప్రాంతాలలో పేకాటలు గాని అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై దాడులు చేసే సమయాలలో ఆ చుట్టుప్రక్కల ముళ్ళ పోదలు మరియు ఎక్కువగా ఉభయగోదావరి జిల్లాల్లో కాలువలు చెరువులు ఉండటం వలన పోలీస్ వారు దాడులు నిర్వహించే సమయాలలో కొంతమంది కాలవలు మరియు చెరువులు నేలపై పడిపోవడం కొన్ని సందర్భాలలో వారు క్షతగాత్రులు అవ్వడం జరుగుతూ ఉండేదని ఈ డ్రోన్ కెమెరా ద్వారా పరిసర ప్రాంతాలలో పోలీసు వారు ముందు స్త జాగ్రత్తలు తీసుకునే అవకాశాలను ఉంటాయని డ్రోన్ కెమెరాలను మరియు సీసీ కెమెరాలు ప్రజల భాగస్వామ్యంతో పెంపొందించే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కి అభినందనీయులని సదరు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ ఐజి తెలిపారు.ఈ కార్యక్రమంలో అవంతి ఫీట్స్ అధినేత శ్రీ అల్లూరి ఇంద్ర కుమార్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం సమాజ భద్రత మరియు ప్రజల రక్షణలో పోలీసులు భాగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవడం గమనించిన అవంతి ఫీట్స్ సమస్త కార్పొరేట్ సామాజిక బాధ్యతను గుర్తించి ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఈ డ్రోన్ ని బహూకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ శ్రీ ఎన్ సూర్య చంద్రరావు,ఏలూరు డిఎస్పి శ్రీ డి శ్రావణ్ కుమార్,పోలవరం డిఎస్పి శ్రీ ఎం వెంకటేశ్వరరావు,ఏ ఆర్ డి ఎస్ పి చంద్రశేఖర రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,పోలవరం ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు,ఏ ఆర్ ఆర్ ఐ పవన్ కుమార్, కోయిలగూడెం ఎస్సై చంద్రశేఖర్,ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ పలువురు పోలీసు ఉన్నతాధికారులు,అవంతి ఫీడ్స్ ప్రతినిధులు మరియు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ భద్రత అగ్నిమాపక వారోత్సవాలు

**గాజువాక,ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** గాజువాక ఆర్కే హాస్పిటల్ యందు ఫైర్ అండ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రమాదాన్ని ఎలా నివారించాలి ఆ విషయాన్ని చేసి హాస్పటల్ సిబ్బందికి చూపించారు.ఈ కార్యక్రమంలో పెద్ద గంట్యాడ అగ్నిమాపక శాఖ సిబ్బంది అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్. ఎన్ సింహాచలం,నాయుడు,వి రాజు,జగన్,ఎం సురేష్,బి అనిల్ పి రవి,ఆర్కే హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ శ్రీనివాస్,ఆర్కే హాస్పిటల్ డాక్టర్స్ మరియు ఆర్కే హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ సమావేశాలు.

**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ సభ సమావేశాలలో శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కవ్వ గూడ గ్రామం నుంచి భారీ ర్యాలీగా సభకు బయలుదేరారు. అనంతరం ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడుతూ..... జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధానాన్ని వివరించాలని ఆయన తెలిపారు, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వివరించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి నీరెడ్డి రాజు వెంకటేష్ గౌడ్, కవ్వగూడా మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ ఇస్తారి తదితరుల పాల్గొన్నారు.

# రైతులకు అదనపు రుణాలు అవసరం

- మంజూరుకు ఒప్పకున్న బ్యాంకర్లు
- ఫార్మర్స్ ఈ చాన్స్‌నుసద్వినియోగం చేసుకోవాలి
- హుజురాబాద్ న్యాయ సేవ కమిటీ చైర్మన్ కిరణ్ కుమార్

**జమ్మికుంట,ఏప్రిల్ 19 (ప్రజాక్షేత్రం):** బ్యాంకుల నుంచి పంట రుణాలకు అదనంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉందని,రైతులు రుణ దరఖాస్తులు చేసుకోవాలని హుజురాబాద్ మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ పి.బి.కిరణ్ కుమార్ సూచించారు.అర్హులైన రైతులందరూ ప్రైవేటు అప్పులు తీర్చుకోవడానికి రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు సైతం ఒప్పుకున్నారని వెల్లడించారు. న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్,జిల్లా న్యాయ సేవ సంస్థ,కరీంనగర్ వారి ఆదేశానుసారం మండల న్యాయ సేవ కమిటీ,చైర్మన్, హుజురాబాద్ వారి ఆధ్వర్యంలో హుజురాబాద్ కోర్ట్ ఆవరణలో రైతు రక్షణ సమితి,వ్యవసాయ అధికారుల సహకారంతో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ మీటింగ్‌లో రైతులకు పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉన్న నేపథ్యంలో.. వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ హైకోర్ట్‌లో తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు ప్రజా ప్రయోజన వాజ్యం వేశారు.దానికి సంబంధించి మండల న్యాయ సేవ కమిటీ, హుజురాబాద్ కోర్ట్ ఆవరణలో మీటింగ్ ఏర్పాటు చేశారు. తెలంగాణ రైతు రక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ మాట్లాడుతూ.. ప్రైవేటు అప్పుల బాధతో ఉన్నరైతులందరూ ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో



హుజూరాబాద్ ఏడీఏ సునీత, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ మానకొండూరు,వివిధ బ్యాంకు మేనేజర్లు, వ్యవసాయ అధికారులు,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ....వైసీపీకి కూటమి దెబ్బ

**విజయవాడ, ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా చాలా వర్గాలు నిలుస్తూ వచ్చాయి. ముఖ్యంగా ఎస్సీ, ముస్లిం మైనారిటీ వర్గాలు అండగా నిలిచేవి. ఆపై రెడ్డి సామాజిక వర్గం బలంగా నిలవడంతోనే ఇన్ని రోజులు ఆ పార్టీ తట్టుకొని నిలబడుతూ వచ్చింది. అయితే మొన్నటి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి దారుణంగా ఓడిపోయారు. కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయ్యారు. అయితే ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో బలమైన ఉనికి చాటుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. గెలిచిన 11 మంది ఎమ్మెల్యేల్లో.. సగానికి పైగా రిజర్వుడు నియోజకవర్గం నుంచి గెలిచిన వారే. తద్వారా ఎస్సీ సామాజిక వర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికీ ఆదరణ చెక్కుచెదరలేదని అర్థమైంది. అయితే ఇకనుంచి ఆ పరిస్థితి ఉంటుందా అంటే అనుమానమే అంటున్నారు విశ్లేషకులు. ఎస్సీ వర్గీకరణ జరగనుండడంతో.. చాలా ఉప కులాలకు లాభం జరగనుంది. అదే జరిగితే మెజారిటీ ఎస్సీలు టిడిపి కూటమి వైపు రావడం ఖాయం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గండిపడడం ఖాయమని తెలుస్తోంది.ఎస్సీల్లోమాలలు, మాదిగలు ప్రముఖ పాత్ర పోషిస్తూ వస్తున్నారు. జనాభాపరంగా ఈ రెండు సామాజిక వర్గాలు అధికం. కానీ ఎస్సీల్లో 59 ఉప కులాలు ఉన్నాయన్న విషయం ఎవరికీ తెలియదు. ఆది నుంచి ఎస్సీలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చారు. తెలుగుదేశం ప్రభంజనంలో సైతం ఎస్సీలు ప్రభావం ఉన్న నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తూ వచ్చింది. అయితే 1999లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఈ విషయంలో ఒక వ్యూహం రూపొందించారు. అప్పటికే మాల సామాజిక వర్గం తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకం. కానీ తెలంగాణలో మాదిగలు అధికం. వారిని రాజకీయంగా ప్రోత్సహించాలని భావించారు చంద్రబాబు. అదే సమయంలో మంద కృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటు చేశారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలోనే ఎస్సీ వర్గీకరణకు జై కొట్టారు చంద్రబాబు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టారు. దీంతో ఎస్సీల్లో స్పష్టమైన చీలిక కనిపించింది. తెలంగాణలో మాదిగలు టిడిపి వైపు వచ్చారు. అటు తరువాత రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ రద్దయింది. దశాబ్దాలుగా న్యాయపోరాటం జరిగింది. చివరకు సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టారు చంద్రబాబు. ఏపీలో కాంగ్రెస్ కుదేలయింది. ఆ స్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చింది. దీంతో ఎస్సీలు ఎక్కువగా ఆ పార్టీ వైపు మొగ్గు చూపారు. అయితే ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ పుణ్యమా అని.. చాలా ఉప కులాలు టిడిపి కూటమి వైపు వచ్చే అవకాశం ఉంది. త్వరలో డీఎస్సీ నియామక ప్రక్రియ జరగనుంది. అందులో కూడా ఎస్సీ వర్గీకరణను అనుసరించి రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. అందులో 59 ఉప కులాలు సమానంగా లబ్ధి పొందనున్నాయి. అదే జరిగితే దశాబ్దాలుగా తమకు జరిగిన అన్యాయాన్ని వారు గుర్తించే అవకాశం ఉంది. ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబు ప్రభుత్వాన్ని గుర్తించుకునే అవకాశం ఉంది. ఒక విధంగా చెప్పాలంటే ఎస్సీ వర్గీకరణ అనేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద దెబ్బ అని చెప్పవచ్చు.ఏపీలో మాలల సంఖ్య అధికం. ఆ సామాజిక వర్గ జనాభా కూడా అధికం. వారంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు ఎక్కువగా ఉన్నారు. కానీ అదే సమయంలో 59 ఉపకులాల సంఖ్య కూడా అధికమే. రాష్ట్రంలో పార్టీల గెలుపోవటములను వారు శాసించగలరు. అందుకే చంద్రబాబు ఎస్సీల్లో చీలిక తెచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని భావించారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన మరుక్షణం నుంచి పావులు కదపడం ప్రారంభించారు. వడివడిగా అడుగులు వేసి ఎస్సీ వర్గీకరణ అమలు చేశారు. అయితే ఎస్సీ వర్గీకరణతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరమేనని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.





# రజతోత్సవసభను విజయవంతం చేద్దాం.

**రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ లో ఈ నెల 27న నిర్వహించనున్న రజితోత్సవ సభను విజయవంతం చేద్దామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కే విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సెషన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి హాజరై పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.... అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టి కాలం గడుపుతుందని అన్నారు, ఈ రాష్ట్రాన్ని పాలించే హక్కు ఒక కేసీఆర్ కే ఉందని ఆయన అన్నారు, అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజులు దగ్గర పడ్డాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సాధన ద్యేయంగా ఏర్పడ్డ బిఆర్ఎస్ పార్టీ గడచిన 25 సంవత్సరాలు తెలంగాణ సాధన, అభివృద్ధి లక్ష్యంగా పని చేసిందని ఆయన అన్నారు. గత పదేళ్లలో కెసిఆర్ పాలనలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదిగిందని ఆయన తెలిపారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని విమర్శించారు. అందుకు వరంగల్లో జరగబోయే రజతోత్సవ సభ తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో జరగనుందని వెల్లడించారు. ఈ సభకు నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరదాచారి, సంతోష్ వేణు నిజాముద్దీన్ ఫారుక్ గణేష్ మహమ్మద్ బాయ్ శ్రీకాంత్ రెడ్డి దాసు నరసింహ ఆనందు ప్రియదర్శిని మహేష్ మైపాల్ బి విష్ణువర్ధన్ బక్కని సాయికుమార్ విక్రమ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఐడియా అదిరిపోయింది..! డీజిల్ మోటార్‌తో స్మార్ట్ ఫోన్లకు ఛార్జింగ్..!!


**పెద్దేముల్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** గత రెండు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తున్న సంగతి తెలిసిందే. గాలివాన బీభత్సానికి చాలా ప్రాంతాల్లో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం తట్టేపల్లి గ్రామంలో రెండు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో తట్టేపల్లి గ్రామంలో కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో.. తాగునీటికి ఆటంకం ఏర్పడింది. అంతేకాకుండా నిత్యం స్మార్ట్ ఫోన్లలో మునిగి తేలేవారికి విద్యుత్ సరఫరా అంతరాయం కాస్త ఇబ్బందిని తెచ్చి పెట్టింది. విద్యుత్ సరఫరా అంతరాయంతో స్మార్ట్ ఫోన్లకు ఛార్జింగ్ పెట్టుకోలేని పరిస్థితి. అన్ని ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాయి. మరి ఏం చేయాలి.. ఇతరులతో కమ్యూనికేట్ ఎలా..? టైం పాస్ ఎలా అవుతుందని ఆలోచించారు. అనుకున్నదే తడువుగా గ్రామస్తులందరూ చందాలు వేసుకున్నారు. ఒక డీజిల్ మోటార్ కిరాయికి తీసుకొచ్చారు. డీజిల్ సహాయంతో ఆ మోటార్‌ను ఆన్ చేసి తాగునీటిని పట్టుకున్నారు. అదే డీజిల్ మోటార్ ద్వారా స్విచ్ బోర్డుకు విద్యుత్ సరఫరా అయ్యేలా ఏర్పాట్లు చేశారు. ఇంకేముంది.. ఆ స్విచ్ బోర్డు నుంచి పదుల సంఖ్యలో సెల్ ఫోన్లకు ఛార్జింగ్ పెట్టుకున్నారు. అనంతరం మళ్లీ ఫోన్లలో బిజీ అయిపోయారు. ఒక్క ఐడియా పదుల సంఖ్యలో సెల్‌ఫోన్లకు ఛార్జింగ్ పెట్టుకునేలా చేసింది.




# వాటర్ ట్యాంకర్ల డ్రైవర్లు నిర్లక్ష్యంగా నడుపుతున్నారు

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ని సెక్రటేరియట్ కాలనీలలో గల చలమండలి మంచినీటి సరఫరా కేంద్రం ద్వారా కొంత మేరకు ప్రజలకు ఉపశమనం పొందుతున్న మాట వాస్తవం కానీ ఇక్కడి నుండి నీటిని సరఫరా వెళ్లే క్రమంలో సంబంధిత ట్రాక్ డ్రైవర్ నిర్లక్ష్య ధోరణితో వాహనాలను ఇష్టారాజ్యంగా అతి వేగంగా నడుపుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అతివేగంతో నడిపితే ఏదైనా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. దీనిపై సంబంధిత అధికారులకు రాతపూర్వకముగా ఫిర్యాదు చేశారు. జలమండలి అధికారి మేనేజర్ రామకృష్ణ స్పందించి డ్రైవర్లు అదుపులో పెట్టి నడపాలని హెచ్చరించాడు, కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందే లక్ష్మణరావు, బుద్ధోలు బాబు, మాల్యాద్రి నాయుడు బిట్లుగు రాజు, సంఘం శ్రీకాంతు, సుమ నళిని, బాలచందర్, జై రామ్, కోడి చర్ల దేవేందర్, యాలాల కిరణ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి మృతదేహం ఎదుట ప్రియురాలిలో పెళ్లి!

**తమిళనాడు ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**

తండ్రి మృతదేహం ఎదుట ఓ యువకుడు తన ప్రియురాలిని పెళ్లి చేసుకున్న ఘటన వైరల్ గా మారింది. తమిళనాడులోని కడలూరు జిల్లా కవణ్ణై లో ఈ ఘటన చోటుచేసుకుంది. కవణై గ్రామానికి చెందిన సెల్వరాజ్ రైల్వే శాఖలో పని చేసి రిటైరయ్యారు. ఆయన రెండవ కుమారుడు అప్పు విరుధాచలం కౌంజియప్పర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్‌లో మూడో సంవత్సరం చదువుతున్న క్రమంలో విజయశాంతితో ప్రేమలో పడ్డాడు. కెరీర్‌లో సెటిల్ అయ్యాక ఇరు కుటుంబాల సమ్మతితో వారు పెళ్లి చేసుకోవాలనున్నారు. అయితే అప్పు తండ్రి సెల్వరాజ్ అనారోగ్యంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. తండ్రి భౌతిక రూపం కనుమరుగు అయ్యే ముందే ఆయన ఆశీస్సులు పొందాలనే ఉద్దేశంతో ప్రేయసి విజయశాంతిని ఒప్పించి తండ్రి మృతదేహం ఎదుట ఆమెకు అప్పు తాళి కట్టారు. తీవ్ర దుఃఖంలోను అప్పు తల్లి, బంధువులు, గ్రామస్థులు వారిని చల్లగా ఉండాలని దీవించారు. కాగా అమ్మాయి తరుపు నుంచి ఎవరూ ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. తండ్రి ఆశీస్సులు పొందాలనే ఉద్దేశంతో అంతిమయాత్రకు ముందే ఇలా పెళ్లి చేసుకున్నట్లు అప్పు వెల్లడించారు. అయితే ప్రియుడి పరిస్థితిని అర్థం చేసుకుని.. అతని మనస్సు గ్రహించి ఆ సమయంలో పెళ్లికి అంగీకరించిన విజయశాంతిది గొప్ప మనసు అని అందరూ కొనియాడుతున్నారు.



# ఈనెల 23 నుంచి సుంకాలపై భారత్-అమెరికా మధ్య కీలక చర్చలు



**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):**

ట్రంప్ విధించిన సుంకాలతో ప్రపంచ మార్కెట్లు కుదేల్ అయిపోయాయి. లక్షల కోట్ల సంపద ఆవిరైపోయింది. అన్ని దేశాల నుంచి, ఆర్థిక నిపుణుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో ట్రంప్ వెనుకడుగు వేశారు. దాదాపు 90 రోజుల పాటు సుంకాలను వాయిదా వేశారు.

ఇదిలా ఉంటే అమెరికాతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. దీంతో సుంకాలపై ట్రంప్‌తో మోడీ చర్చలు కూడా జరిపారు. ఇరువురి మధ్య సానుకూల వాతావరణం నెలకొన్నట్లుగా ఆ మధ్య ప్రెస్‌మీట్‌లో ట్రంప్ చెప్పుకొచ్చారు. మొత్తానికి ఈనెల 23న ఇదే అంశంపై ఇరు దేశాలు చర్చించనున్నారు. దాదాపు 19 ఒప్పందాలకు సంబంధించిన అంశలపై నిబంధనలు ఖరారయ్యాయి. ఈనెల 23 నుంచి వాషింగ్టన్‌తో భారత్ చర్చలు ఉంటాయని వర్గాలు పేర్కొన్నాయి. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్లకు పెంచే ఆలోచనతో ఇరు దేశాలు ఉన్నట్లు సమాచారం. ఇరు దేశాల చర్చలు చాలా సానుకూలంగా ఉండే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.

ఒప్పందంలో వస్తువుల వాణిజ్యం, సేవలు, పెట్టుబడులు, కస్టమ్స్ విధానాలు వంటి వివధ రంగాలకు సంబంధించి దాదాపు 19 విభాగాలు ఉండనున్నాయి. చర్చల కోసం భారత్ నుంచి సీనియర్ ప్రతినిధి బృందం వచ్చే వారం వాషింగ్టన్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. అదనపు కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి భారత ప్రతినిధి బృందం వెళ్లనుంది. ఏప్రిల్ 23 నుంచి వాషింగ్టన్‌లో మూడు రోజుల వ్యక్తిగత వాణిజ్య చర్చలు ఉండనున్నాయి.


వాణిజ్య ఒప్పందంలో ఎలక్ట్రిక్ వాహనాలు, కొన్ని పారిశ్రామిక వస్తువులు, వైన్లు, పాడి, పెట్రో కెమికల్స్, ఆపిల్స్, అల్ఫాల్ఫా ఎండుగడ్డి, చెట్టు గింజలు వంటి ఉత్పత్తులకు అమెరికా సుంకాలు తగ్గించే ఛాన్సుంది. అలాగే భారతదేశం కూడా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, తోలు వస్తువులు, రసాయనాలు, ప్లాస్టిక్‌లు, రొయ్యలు, నూనెగింజలు, ఉద్యానవన ఉత్పత్తులు వంటి రంగాలకు రాయితీలు ఇవ్వాలని చూస్తోంది. మొత్తానికి చర్చలు సఫలీకృతం అవుతాయని ఇరుపక్షాలు భావిస్తున్నాయి.

# పోలీస్ స్టేషన్ ముందే ప్రాణాలు విడుస్తాను: లావణ్య



**నార్సింగ్ ఏప్రిల్ 19(ప్రజాక్షేత్రం):** నటుడు రాజ్ తరుణ్, శేఖర్ బాషాలు నా ఇంటిపై పదే పదే దాడులు చేయిస్తూ.. నన్ను చంపాలని చూస్తున్నారని..ఎవరి చేతిలోనే చనిపోయే బదులు నేను పోలీస్ స్టేషన్ ముందే నా ప్రాణాలు విడుస్తానని లావణ్య వాపోయారు. శనివారం నార్సింగ్ పీఎస్‌కు వచ్చిన లావణ్య మీడియాతో మాట్లాడారు. నిన్న రాత్రి కూడా కొంత మంది తన ఇంటికి వచ్చి దాడి చేసే ప్రయత్నం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజ్ తరుణ్, అతడి తల్లితండ్రుల మీద నేను ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పోలీసులు నాకు న్యాయం చేయకపోతే పోలీస్ స్టేషన్ ముందే ప్రాణాలు విడుస్తానన్నారు. తనకు ప్రాణహాని ఉందని చెప్పినా పోలీసులు న్యాయం చేయడం లేదని ఆరోపించారు. నా ప్రాణం పోయాక మీరు చర్యలు తీసుకుంటారా అని లావణ్య ప్రశ్నించారు. కోర్టులో ఉన్న ఇంటి వివాదంపై రాజ్ తరుణ్, శేఖర్ బాషాలు దౌర్జన్యం చేస్తున్నప్పటికి పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రతిసారి 100ఫోన్ చేసి సహాయం కోసం ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. ప్రతి నిమిషం ప్రాణభయంతో బతకాల్సివస్తుందన్నారు. నా సమస్యపై పోలీస్ కమిషనర్ స్పందించాలన్నారు.

## మహేష్‌తో రాజమౌళి భారీ ప్లాన్



మహేష్ బాబు, రాజమౌళి కాంబోలో వస్తున్న సినిమా ఎస్ఎస్ఎంబీ29. ఈ సినిమాపై ఇప్పటికే తారాస్థాయి అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను నెవ్వర్ బిఫోర్ అనే విజువల్ వండర్‌లా తీర్చిదిద్దాలని జక్కన్న ప్లాన్ చేస్తున్నాడు. అంతేకాకుండా ఇది పాన్ ఇండియా కూడా కాదు పాన్ వరల్డ్ సినిమా అన్న టాక్ మూవీపై అంచనాలను అంతకంతా పెంచుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి మరో అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో ఒక సీన్ కోసం రాజమౌళి.. దాదాపు 3000 మందిని సెట్‌లోకి తీసుకొస్తున్నాడట. ఒక్క సీన్ కోసం రాజమౌళి 3000 మంది జూనియర్ ఆర్టిస్ట్ లను హైర్ చేసుకున్నారని తెలుస్తోంది. వీరందరితో నెక్స్ట్ షెడ్యూల్ లో భారీ యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేయబోతున్నారు. అది కూడా సముద్రంలో బోట్ సీక్వెన్స్ ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే చిత్ర యూనిట్ రిహార్సల్ ను ప్రాంభించే పనిలో ఉన్నారంట. ఏప్రిల్ చివరి వారంలో రిహార్సల్ చేసి షూట్ కు వెళ్లబోతున్నట్టు తెలుస్తోంది. ఈ వార్తలు వింటూనే ఈ సీన్ ఏదైనా పక్కా హాలీవుడ్ లెవెల్‌లో ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. మరి సినిమాలో నిజంగానే ఇలాంటి సీన్ ఒకటి ఉందా లేదా అనేది తెలియాలంటే మూవీ రిలీజ్ వరకు ఆగాల్సిందే.

## వాళ్లంతా ఫేక్..

### పూజా హెగ్డే షాకింగ్ కామెంట్స్



తెలుగులో ఎంట్రీ ఇచ్చిన అతి తక్కువ కాలంలో స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్న భామ పూజా హెగ్డె. 'అలా వైకుంఠపురములో' సినిమాతో టాలీవుడ్ బుట్టబొమ్మగా కూడా మారింది. తెలుగుతో పాటు హిందీలో కూడా అమ్మడు ఫుల్ బిజీ అయింది. హిందీ సినిమాలతో బిజీ అయిన పూజా.. తెలుగు ఆఫర్లను పక్కనబెట్టింది. దీంతో అమ్మడికి ఇక్కడి మార్కెట్ డౌన్ అయింది. ఇటీవల ఒక సినిమాకు సంబంధించి పూజాతో కొంత షూటింగ్ కూడా పూర్తయిన తర్వాత ఆ ప్రాజెక్ట్ నుంచి అమ్మడిని పక్కనబెట్టడం మరీ కీలకంగా మారింది. తాజాగా ఇండస్ట్రీని ఉద్దేశించి మాట్లాడిన పూజా తన మార్కెట్‌పై కీలక వ్యాఖ్యలు చేసింది.కొందరికి సోషల్ మీడియాలో మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నా వారికి రియల్ మార్కెట్‌లో పెద్దగా క్రేజ్ ఉండదని చెప్పింది. "ఉదాహరణకి నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో 30 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. అలాగని వారంతా రేపు నా సినిమా చూడటానికి రారు. సోషల్ మీడియాలో ఉండే ఫాలోవర్స్ అంతా ఫేక్. మన ఒరిజినల్ మార్కెట్‌ను వాళ్లను చూసి అంచనా వేయలేం. ఇది చాలా మందికి వర్తిస్తుంది" అని పూజా చెప్పింది. అమ్మడు చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ సర్కిల్స్‌లో తెగ చక్కర్లు కొడుతున్నాయి.

## సినిమాల నుంచి ప్రభాస్ బ్రేక్



రెబల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. అన్నీ కూడా పాన్ ఇండియా మూవీసే కావడంతో ప్రభాస్‌పై ప్రెజర్ కూడా పెరుగుతుంది. ఒకరి తర్వాత ఒగరుగా స్టార్ డైరెక్టర్లతో సినిమాలు చేస్తున్న ప్రభాస్.. తాజాగా మూవీస్ నుంచి కాస్త బ్రేక్ తీసుకున్నాడన్న వార్తలు జోరందుకున్నాయి. ఈ ప్రెజర్ నుంచి తప్పించుకోవడానికి, కాస్తంత రిలాక్స్ కావలనే ప్రభాస్ బ్రేక్ తీసుకున్నాడట. ఈ బ్రేక్‌లో పలు దేశాల టూర్ వేయనున్నాడని టాక్ వినిపిస్తోంది. ముందుగా ఇటలీలోని ఓ పల్లెటూరికి వెళ్లినట్లు సమాచారం. అది ప్రభాస్ డ్రీమ్ డెస్టినేషన్ అని అంటున్నారు. ఆ పల్లెటూరిలో సుమారు మూడు నాలుగు వారాలపాటు ప్రభాస్ విశ్రాంతి తీసుకోబోతున్నారని, ఆ తర్వాత మరో మూడు రోజులు వేరే చోట గడుపుతారని ప్రచారం జరుగుతుంది. ఈ టూర్ పూర్తయిన తర్వాత తిరిగొచ్చి హను రాఘవపూడి సినిమా షూటింగ్‌లో పాల్గొంటాడట. మరోవైపు మూవీ షూటింగ్స్ కోసమే ప్రభాస్ విదేశాలకు వెళ్లాడన్న టాక్ కూడా నడుస్తోంది. మరి దీనిపై త్వరలో క్లారిటీ వస్తుందేమో చూడాలి.

## జర్మనీ భామతో మోహన్‌లాల్ కొడుకు డేటింగ్..!!



సూపర్ స్టార్ మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ మోహన్‌లాల్ "హృదయం" సినిమాతో అందరి మనసులు దోచుకున్నాడు. ఆ తరువాత మంచి కథలు సెలక్ట్ చేసుకుంటూ టాలంటేడ్ యాక్టర్ గా ఎదిగాడు. అయితే ఇటీవలే ప్రణవ్ స్పెయిన్‌లో వ్యవసాయ కూలీగా, గొర్రెలు, గుర్రాల కాపరిగా కూడా పనిచేసాడు. తాజాగా ప్రణవ్ ఒక జర్మనీ మహిళతో డేటింగ్ చేస్తున్నాడు అని వార్తలు వస్తున్నాయి. ప్రణవ్ ఇటీవల ఒక విదేశీ మహిళతో బహిరంగంగా కనిపించడం ఆ పుకార్లకు తెరతీసింది. ఇటీవలే ప్రణవ్ అతని కుటుంబంతో కలిసి ఒక కార్యక్రమానికి అటెంట్ అయ్యాడు. అయితే అతనితో పటు ఒక జర్మన్ మహిళ కలిసి వేదికపై కనిపించింది. దీంతో నిజంగానే ప్రణవ్ ఆ అమ్మాయని ప్రేమిస్తున్నాడు అని సినీ వర్గాల్లో టాక్ నడుస్తుంది. స్టార్ హీరో కుమారుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ప్రణవ్.. సినిమాల్లో నటిస్తూనే తనకు ఇష్టమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారు. 'వర్క్ అవే' ప్రోగ్రాంలో భాగంగా స్పెయిన్‌లోని ఓ ఫామ్‌లో ఉండి వచ్చారు. సాధారణ మనిషిగా అక్కడ జీవించి వార్తల్లో నిలిచారు. తన తండ్రి ప్రధాన పాత్రలో నటించిన 'ఎల్ 2: ఎంపురాన్'లో ప్రణవ్ అతిథి పాత్రలో కనిపించారు.

## నాకెవరూ ఐలవ్ యూ చెప్పలేదు



మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ చేస్తున్న సినిమా 'థగ్ లైఫ్'. ఈ సినిమా జూన్ 5న రిలీజ్ కానుంది. ఈ సందర్బంగా ఈ సినిమా నుంచి తొలి పాటను మూవీటీమ్ విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమల్ హాసన్.. మూవీలో ఇద్దరు హీరోయిన్‌లు ఉన్న విషయంపై మాట్లాడారు. ఇద్దరు హీరోయిన్‌లు ఉన్నారు కానీ తనకు ఎవరూ ఐ లవ్ యూ చెప్పలేదంటూ జోక్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినిమా విశేషాలు పంచుకున్నారు. "37 ఏళ్ల క్రితం నేను మణిరత్నం దర్శకత్వంలో 'నాయకన్'లో నటించాను. ఆయన అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ కూడా అలానే ఉన్నారు. ఏమాత్రం మార్పు రాలేదు. అది ఆయన గొప్పతనం. మేమిద్దరం కథ గురించి చర్చించుకునే సమయంలో 25 శాతం సినిమా అయిపోయినట్లు ఉంటుంది. ప్రతిరోజు ఈ సినిమా షూటింగ్ బ్రహ్మ ముహూర్తంలోనే ప్రారంభమయ్యేది. ఇందులో త్రిష, అభిరామి ఇద్దరు హీరోయిన్‌లు ఉన్నారు. ఇద్దరిలో ఎవరూ నాకు ఐ లవ్ యూ చెప్పలేదు (నవ్వుతూ). ఏఆర్ రెహమాన్ సంగీతం ఎప్పుడూ నా మనసుకు దగ్గరగా ఉంటుంది. ఇండస్ట్రీలో శింబు లాంటి వ్యక్తి చాలా అరుదుగా ఉంటారు. తను నా స్నేహితుడు అని చెప్పడానికి గర్వపడుతున్నా. ఈ సినిమాలో భాగమైన అందరికీ కృతజ్ఞతలు. భారతీయ సినీ పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందుతోంది. 45 ఏళ్ల క్రితంతో పోలిస్తే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది" అని కమల్ హాసన్ అన్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330